# నిజం చెప్పుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 21-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:76 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లుసైన్యం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గుచూపడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 872 పాయింట్లు కోల్పోయి 81,186కి దిగజారింది. నిఫ్టీ 261 పాయింట్లు నష్టపోయి 24,683కి పడిపోయింది.

### ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల...

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ ఫలితాలను విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి పర్యవేక్షణలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 93 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని ఒక కేంద్రంతో కలిపి మొత్తం 94 కేంద్రాల్లో రెండు సెషన్లలో ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

# కశ్మీర్ పర్యటన
# రద్దు చేసుకున్న ప్రధాని...

- పహల్గామ్ ఘటనపై ప్రధాని మోదీ సర్కారుపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే తీవ్ర ఆరోపణలు
- భద్రత కల్పించకపోవడం వల్లే 26 మంది చనిపోయారని విమర్శ
-ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌తోనే ప్రధాని కశ్మీర్ ట్రిప్ రద్దు చేసుకున్నారని వ్యాఖ్య
- ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర ఆగ్రహం
- చిన్న యుద్ధాలంటూ సైన్యాన్ని కించపరిచారంటూ మండిపాటు
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సరైన భద్రత కల్పించకపోవడం వల్లే ఈ దారుణం జరిగిందని ఆయన ఆరోపించారు. ఉగ్రదాడికి సంబంధించి నిఘా వర్గాల నుంచి ముందే సమాచారం అందినందువల్లే ప్రధాని మోదీ తన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే పునరుద్ఘాటించారు.

ఆయన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కర్ణాటక ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా విజయనగర జిల్లా హొసపేటలో జరిగిన కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. పహల్గామ్ వెళ్లిన పర్యాటకులకు పోలీసులు, బీఎస్ఎఫ్ లేదా సైన్యం నుంచి ఎలాంటి భద్రత కల్పించలేదని, దీని ఫలితంగానే 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఘటన జరిగినా, భద్రతా వైఫల్యంపై ప్రధాని మోదీ ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దారుణమని విమర్శించారు. పాకిస్థాన్‌తో మనం చిన్నపాటి యుద్ధాలు చేస్తున్నామని, అయితే పాక్ మనల్ని తక్కువ అంచనా వేస్తూ, చైనా మద్దతుతో దాడులకు ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి దాడులను దేశం ఎప్పటికీ సహించబోదని స్పష్టం చేశారు. ఈ విషయంలో దేశమంతా ఐక్యంగా ఉందని, దేశ వ్యతిరేక శక్తులపై పోరాటంలో ప్రభుత్వానికి తాము మద్దతు ఇస్తున్నామని తెలిపారు. దేశమే అన్నింటికన్నా ముఖ్యమని, ఆ తర్వాతే మతం, కులం వంటి అంశాలని అన్నారు. అయితే, ప్రధాని పర్యటన సమయంలో నిఘా వర్గాలు సమాచారం అందించాయని, కానీ సామాన్య పౌరులను, పేదలను మాత్రం కాపాడుకోలేకపోయామని విచారం వ్యక్తం చేశారు. వివిధ దేశాలకు పార్లమెంటు సభ్యుల బృందాలను పంపించే విషయంలో కేంద్ర ప్రభుత్వం తమ పార్టీని సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. అయినప్పటికీ, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మౌనంగా ఉన్నామని, మన దేశం తరఫున మాట్లాడేందుకు కాంగ్రెస్ ఎంపీలను పంపిస్తున్నామని ఖర్గే వివరించారు. ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ



ఆగ్రహంమల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర తీవ్రంగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్' వంటి సైనిక చర్యలను 'చిన్నపాటి యుద్ధం' అనడంపై ఆయన ధ్వజమెత్తారు. భారత సైన్యం పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి అక్కడి ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే కాకుండా, వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు అర్థం చేసుకోలేకపోతున్నారని విమర్శించారు. సైన్యం ధైర్యసాహసాలను కించపరిచేలా ఖర్గే మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## కాళేశ్వరంపై కేసీఆర్‌కు పీసీ ఘోష్
## కమిషన్ నోటీసులు

- విచారణకు కేసీఆర్ హాజరుకావాలన్న మంత్రి శ్రీధర్ బాబు
- తప్పు చేయకుంటే భయమెందుకని కేసీఆర్‌ను ప్రశ్నించిన మంత్రి
- చట్టం ముందు అందరూ సమానమేనని వ్యాఖ్య

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అంశంపై తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందిస్తూ, కేసీఆర్ విచారణకు హాజరుకావాలని, చట్టం ముందు అందరూ సమానమేనని పేర్కొన్నారు. పెద్దపల్లిలో మంగళవారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ, "నోటీసులు ఇప్పుడే జారీ అయ్యాయి కదా.. ఆయన (కేసీఆర్) విచారణకు హాజరవుతారనే భావిస్తున్నాను. ఒకవేళ తప్పు చేయకపోతే భయపడాల్సిన అవసరం ఏముంది?" అని బీఆర్ఎస్ అధినేతను సూటిగా ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో
## మయన్మార్ వాసుల కలకలం..

- హైదరాబాద్‌లో మయన్మార్ జాతీయుల అరెస్ట్
- ఏళ్ల క్రితం భారత్‌లోకి అక్రమ ప్రవేశం
- నకిలీ పత్రాలతో ఆధార్, పాన్, గ్యాస్ బుక్‌లు
- మదర్సా టీచర్ల సాయంతో మోసం
- ఇద్దరు నిందితులు పరారీ, పోలీసుల గాలింపు




హైదరాబాద్,మే20,(నిజంచెపుతాం) హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తూ, నకిలీ పత్రాలతో భారత ప్రభుత్వ గుర్తింపు కార్డులు పొందిన మయన్మార్ దేశస్థుల ముఠా గుట్టు రట్టయింది. రాచకొండ ఎస్ఓటీ పోలీసులు మంగళవారం జరిపిన దాడుల్లో మయన్మార్ జాతీయులను అదుపులోకి తీసుకున్నారు. వీరు కొన్నేళ్ల క్రితం మయన్మార్ నుంచి అక్రమంగా మన దేశంలోకి ప్రవేశించి, ఇక్కడ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్లు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంలో మదర్సాలో పనిచేసే కొందరు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తేలింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, మయన్మార్‌కు చెందిన మహ్మద్ అమీన్, ఆయన భార్య మహ్మద్ రుమానా అక్తర్, వారి కుమారుడు మహ్మద్ నయీమ్ 2011 సంవత్సరంలో అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. అనంతరం 2014లో హైదరాబాద్ నగరానికి చేరుకుని, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతంలో నివాసం ఏర్పరచుకున్నారు. మహ్మద్ అమీన్ స్థానికంగా ఓ బ్యాటరీ దుకాణాన్ని నడుపుతున్నాడు. వారు అక్రమంగా ఆధార్ కార్డులు పొందిన వైనంపై పోలీసులు దృష్టి సారించారు. మదర్సాలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మహ్మద్ హారీస్, అయాజ్‌ల సహాయంతో మహ్మద్ అమీన్ మంచాల గ్రామంలోని మీ-సేవా కేంద్రం ద్వారా ఆధార్ కార్డు సంపాదించినట్లు విచారణలో తేలింది. ఆ తర్వాత, నకిలీ వివాహ ధృవపత్రాన్ని సృష్టించి, దాని ఆధారంగా తన భార్య రుమానా అక్తర్‌కు కూడా ఆధార్ కార్డు ఇప్పించాడు. ఇక వీరి కుమారుడైన నయీమ్‌కు, మయన్మార్ నుంచే అక్రమంగా వచ్చి బాలాపూర్‌లో స్థిరపడిన షోయబ్ మాలిక్ అనే వ్యక్తి నకిలీ పత్రాలతో ఆధార్ కార్డు వచ్చేలా చేశాడు.



## పొరుగు దేశం నేపాల్ లో
## భూకంపం

- నేపాల్‌లో మళ్ళీ భూ ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై 4.7 తీవ్రత నమోదు
-వారం రోజుల్లో ఇది రెండో సారి భూ ప్రకంపనలు

హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూమి కంపించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7గా నమోదైనట్లు జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం ) వెల్లడించింది. వారం రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది రెండోసారి కావడంతో స్థానికులలో కొంత ఆందోళన నెలకొంది. భూకంప కేంద్రం రాజధాని ఖాట్మండుకు వాయువ్యంగా సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాస్కీ జిల్లాలోని సినువా ప్రాంతంలో కేంద్రీకృతమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా కాస్కీతో పాటు సమీపంలోని తనహు, పర్వత్, బాగ్లుంగ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు స్వల్ప ప్రకంపనలు గుర్తించినట్లు సమాచారం. అయితే, ఈ తాజా భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదని అధికారులు స్పష్టం చేశారు. నష్టంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వారు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ జీవోనే కాంగ్రెస్ మళ్లీ
## ఇచ్చి ప్రచారం చేసుకుంది



- మినీ అంగన్‌వాడీలకు పూర్తి జీతాలివ్వాలని సీఎంకు హరీశ్ రావు లేఖ
- రూ.13,650 నుంచి రూ.7,800కి జీతాలు తగ్గించడంపై ఆగ్రహం
- మూడు నెలలే పెంచిన జీతం.. తర్వాత కోత విధించారని ఆరోపణ
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు
- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ

తెలంగాణలో మినీ అంగన్‌వాడీ కార్యకర్తల వేతనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మినీ అంగన్‌వాడీలను పూర్తిస్థాయి అంగన్‌వాడీలుగా గుర్తించి, వారికి పెంచిన వేతనం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 3,989 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నిరుపేద వర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని హరీశ్ రావు తన లేఖలో గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి సేవలను గుర్తించి, 2023 సెప్టెంబర్ 5వ తేదీన వారిని అంగన్‌వాడీలుగా ప్రమోట్ చేస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఆ ఉత్తర్వులు అప్పట్లో అమలు కాలేదని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క బాధ్యతలు స్వీకరించి, మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేశారని హరీశ్ రావు పేర్కొన్నారు. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవోనే మళ్లీ కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల పాటు మినీ అంగన్‌వాడీలకు అంగన్‌వాడీ పే గ్రేడ్ ప్రకారం రూ.13,650 వేతనం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మళ్లీ వారి వేతనాన్ని మినీ అంగన్‌వాడీ స్కేల్ అయిన రూ.7,800కి తగ్గించిందని హరీశ్ రావు విమర్శించారు.

## జగన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ఏ గడ్డి
## కరవడానికైనా సిద్ధపడతారు

-తిరుపతి విద్యార్థి ఘటనను జగన్ రాజకీయం చేస్తున్నారు: లోకేశ్
- టీడీపీపై దుష్ప్రచారానికి సాక్షి పత్రికను వాడుకుంటున్నారని ఆరోపణ
- జేమ్స్‌పై దాడి నిందితులు వైసీపీ నేతల అనుచరులేనని వెల్లడి
- జగన్‌దే రక్తచరిత్ర అని విమర్శలు

తిరుపతిలో ఓ దళిత విద్యార్థిపై జరిగిన దాడి ఘటనను అడ్డం పెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈ ఘటనలో నిందితులుగా ఉన్నవారు వైసీపీ నేతల అనుచరులేనని, అయినప్పటికీ టీడీపీపై బురద చల్లేందుకు జగన్, ఆయన కరపత్రిక సాక్షి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ నెల 15వ తేదీ రాత్రి తిరుపతిలో జేమ్స్ అనే దళిత విద్యార్థిని కిడ్నాప్ చేసి, దాడి చేసిన ఘటనపై మంత్రి లోకేశ్ స్పందించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏ-1 యశ్వంత్, ఏ-2 కిరణ్, ఏ-3 జగ్గ, ఏ-4 లలిత్, ఏ-5 సాయి గౌడ్, ఏ-6 వంశీ, ఏ-



7 రూపేష్‌లతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారని తెలిపారు.

# రైతుల ధాన్యాన్ని తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలి.

## - రైతు సంఘం జిల్లాఅధ్యక్షులు- ఎండి మైనోద్దిన్ .



డిండి మే20 నిజంచెపుతాం :ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ని రైతుల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా మిల్లర్లు అన్లోడ్ చేసుకోవాలని రైతు సంఘం అధ్యక్షులు ఎం డి మైనోద్దిన్ అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాల్లో అధికారులు మ్యచెర్ చూసి లోడ్ చేస్తున్నట్లు,మిల్లర్లు మాత్రం తరుగు పేరుతో 5 నుండి 6కిలోల. తరుగు తీస్తున్నారని అలాగైతేనే లారీ అన్లోడ్ చేస్తున్నారని,ఇలాంటి చర్యలు సమంజసం కాదని వెంటనే సంబంధిత అధికారులు మిలర్లపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.రైతుల ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా కొనుగోలు చేయాలని , లారీల కొరతతో ఒక్కో రైతు నెలరోజులుగా కొనుగోలు కేంద్రాల్లో. పడి గాపులుకాసి ధాన్యం లోడ్ చేస్తే మిల్లర్లు తరుగు పేరుతో కోత విధించటం సరి కాదన్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవలే మిల్లర్లతో మాట్లాడినా రైతుల పట్ల మిల్లర్లలో మార్పు రాకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి సదరు మిల్లర్లపై తగుచర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు

## - నామినేషన్ దాఖలు చేసిన
## - తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్.... ఎరుకల వెంకటేష్ గౌడ్...




తుర్కపల్లి, మే 20(నిజం చెపుతాం) :కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ఎన్నికల్లో భాగంగా మంగళ వారం నాడు డిసిసి అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి మరియు పీసీసీ ఎన్నికల పరిశీలకులు పులి అనీల్ కుమార్,మరియు ధన్వంతరి కు తన నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగిందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు.యాదగిరిగుట్ట బ్లాక్ పరిధిలోని మండలాల వారీగా సంస్థాగత నిర్మాణం ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం ఏఐసీసి మరియు పిసిసి ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ పిలుపు మేరకు హాజరై,మండల అధ్యక్ష ఎన్నికల నామినేషన్ దాఖలు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్



నకిరేకల్ మే 20 ( నిజం చెపుతాం ) మంగళవారం మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన జిల్లా వర్షిత (17 సంవత్సరాలు )గత మార్చిలో జరిగిన 10 తరగతి పరీక్షల్లో 510 పైగా మార్కులు సాధించి మంచి భవిష్యత్తు ఉందని సంతోషంగా ఉన్న ఆ కుటుంబంలో క్షణికావేశం లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం తో శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు దాహణసంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు (5000/-) ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు , పందిరి నాగయ్య , జిల్లా బాబు , జిల్లా రామలింగయ్య , కొత్తపల్లి సతీష్ , జయ ప్రకాష్ , శరత్ కుమార్ , సైదులు , ఉమేష్ , గణేష్ , రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ మహా పడి పూజ



ఆలేరు మే 20 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు ఉపేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో బండ్రు సిద్దులు స్వామి మరియు బండ్రు శివ స్వామి ఇంట్లో హనుమాన్ మండల మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి 150 మందికి పైగా హనుమాన్ స్వాములు పాల్గొనడం జరిగింది.ఈ మహా పడి పూజ కార్యక్రమంలో స్వాములు పంతం కృష్ణ,పత్తి వెంకటేష్,జల్లి మహేష్,ఆరే మోహన్ దాస్,కూతటి అంజన్,బండ్రు చంద్రం,రంజిత్ రెడ్డి,ఆలేటి ఎలందర్,మహేష్,ఎనగందుల వెంకటేష్ పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



చౌటుప్పల్,మే20(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలంలో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోర్టులను తీసుకురావడం జరిగింది.వీటివల్ల కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారీ వర్గాలకే లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయి.కావున వెంటనే ఈ నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించి కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు.అట్లాగే కార్మిక సంఘ రిజిస్ట్రేషన్ ను 45 రోజుల వ్యవధిలో చేయాలని,సంఘటిత అసంఘటిత కార్మికుల వివిధ సమస్యలపై మాట్లాడారు.ఈ కార్యక్రమానికి నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు,గడ్డం వెంకటేశం,జొన్న కంటి దేవయ్య,కలకుంట్ల శివకుమార్,బోయ యాదయ్య,ఎస్.కె మదార్,కొలతం శ్రీనివాస్ రెడ్డి,ఈడుపులకంటి కిష్టయ్య,పారమళ్ళ లక్ష్మయ్య,పారమళ్ళ యాదమ్మ,గజ్జల రాజు,బక్క బాలమ్మ, కంకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచు వివాహానికి పెండ్లి కానుక అందజేసిన...సుంకె ప్రసాద్



యాదగిరిగుట్ట,మే20(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట సాదువెల్లి గ్రామానికి గోరకంటి బాలమణి,బాలయ్య కూతురు తన్విక,వినయ్ ల వివాహ వేడుక కె.ఎస్.రావు ఫంక్షన్ హాల్ లో జరుగగా. వివాహ వేడుక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకె ప్రసాద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి. రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిరాజు, శ్రీను, శ్రీకాంత్ గౌడ్, కనకయ్య, సిద్ధులు,వెంకట్ నర్స్, నవీన్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెదిరే బ్రదర్స్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



మునుగోడు మే 20 (నిజం న్యూస్) మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలోనికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. సీఎం రేవంత్ రెడ్డి చిన్న మామ వ్యతిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల మృతి చెందారు.ఈసందర్భంగా 5వ రోజు వారి చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ వారివెంట మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాధరగోని యాదయ్య, బోయపర్తి లింగయ్య, బాజ మనోజ్ ,జీడిమడ్ల యాదయ్య, మరియు వారి కుమారులు వేదిరే మేగారెడ్డి మరియు శ్రీనివాస్ రెడ్డి, విజేయందర్ రెడ్డి , కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# చౌటుప్పల్ నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బి.వీరబాయి



చౌటుప్పల్,మే20 (నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల తహసిల్దార్ గా బి.వీరబాయి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతం ఇక్కడ తాహసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్.హరికృష్ణ గుండాల మండల తహసిల్దారుగా బదిలీపై వెళ్లారు.ఉప తహసిల్దార్ పజ్జూరి సిద్ధార్థ రెడ్డి మరియు ఆఫీసు సిబ్బంది వారికి శు భాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు జన్మదిన వేడుకలు



చౌటుప్పల్,మే20,(నిజం చెపుతాం): చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజయ్ బాబు జన్మదిన వేడుకలను ఆయన మిత్రులు,సన్నిహితుల మధ్య మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,సాక్షి టీవీ పాత్రికేయులు రవీందర్, నారాయణపురం మండల నిజం చెపుతాం పత్రిక విలేఖరి సింగం కృష్ణ, అజయ్,మిత్రులు పాల్గొన్నారు.

# వన మహొత్సవ కార్యక్రమం పై అధికారుల అవగాహన



మునుగోడు మే 20 (నిజం న్యూస్)మునుగోడు మండలం జనస్తాన్ పల్లి గ్రామంలోని 2025-2026 సంవత్సరానికి సంబంధించిన వన మహొత్సవం కార్యక్రమంలో పెంచే నర్సరీలపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్, వీళ్లు అసిస్టెంట్లకు జనస్తాన్ పల్లి నర్సరీలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి మొక్కల పెంపకం నర్సరీ నిర్వాహనపై అవగాహన కల్పించారు. నర్సరీలో ఇచ్చిన టార్గెట్ ప్రకారం వంద శాతం సరైవల్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అలాగే పెన్షన్, స్వచ్ఛభారత్ మిషన్, ఉపాధి హామీ పనులపై సమక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపిఓ స్వరూప రాణి, ఇన్చార్జి ఏపీఓ నాగరాజ్ పాల్గొన్నారు...

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం లక్కవరం యూత్ అధ్యక్షుడి నియామకం



హుజూర్ నగర్ మే 20 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడుగా కాసారపు సతీష్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ మంగళవారం హుజూర్నగర్ పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు సామాజికంగా రాజకీయంగా దక్కవలసిన వాటా దక్కలేదని, స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో కూడా బీసీలు అనేక రంగాలలో వెనుకబాటుకు గురవుతున్నారు అని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు అందవలసిన వాటా కోసం ఉద్యమించవలసిన అవసరం ఉ ందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ప్రత్యేక బడ్జెట్ని కేటాయించి అన్ని రంగాల్లో బీసీలు ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బీసీలు తమ హక్కుల సాధన కోసం పోరాడే కార్యక్రమంలో భాగంగా హుజూర్నగర్ నియోజకవర్గం లోని అన్ని మండల కమిటీలు పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, యూత్ నాయకులు కొట్టు శేఖర్, మేకల సైదయ్య, కర్నే కృష్ణ, బ్రహ్మ చారి, శెట్టి శ్రీనివాస్, అన్నదానం గోపి,వార్డు ఇన్చార్జులు బండి నాగేశ్వరరావు, యుగంధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్

హుజూర్ నగర్ మే 20 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు, మంజు నాయక్, గొట్టే రామయ్య, మధిర ప్రతాపరెడ్డి, గుజ్జుల వెంకటరెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఖాదర్ సాబ్, మజీద్,పున్నయ్య మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ధనమూర్తి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

హుజూర్ నగర్ మే 20 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ టౌన్ ,15 వార్డు కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింగ్ ధన మూర్తి తాటి చెట్టు పైనుండి పడి సోమవారం నాడు మృతి చెందగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన పట్టణ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, రామిశెట్టి రాము, పొనుగుపాటి జనార్ధన్ రావు, కోళ్లపూడి చంటి, ఎస్కే రహీమా బేగం, జక్కుల వెంకటేష్, ఎస్.కె ముస్తఫా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఐ ఎన్ టి యు సిరైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్. ఆత్మీయ సమ్మేళన





హుజూర్ నగర్ మే 20 నిజం చెప్పుతాం న్యూస్ ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్రఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ప్రతి యూనియన్ ని బలోపేతం చేస్తామని ప్రతి ఒక్క డ్రైవర్ కి ఈఎస్ఐ పిఎఫ్ అందుబాటులో ఉండేటట్టు చూస్తానని ప్రతి కార్మికుడు వెనుక యూనియన్ ఉంటుందని తెలిపారు హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు హుజూర్ నగర్ ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ ఐఎన్టీయూసీఅధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య హుజూర్నగర్ మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి మిల్లు డ్రైవర్స్ ఐ ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు హుజూర్నగర్ పట్టణ మాజీ యూత్ అధ్యక్షులు కోళ్లపూడి యోహాను హుజూర్నగర్ ఎస్ సి సి ఎల్ పట్టణ అధ్యక్షులు కస్తాల సైదులు సూర్యాపేట జిల్లా ఎస్ సి సి ఎల్ కన్వీనర్ ఏ సుదర్శన్ మరియు తదితర డ్రైవర్స్ పాల్గొన్నారు

# ఈ నెల 20 వ తేదీ నుంచి 24 వరకు వృత్యంతరశిక్షణ

మే 20 పాలకవీడు నిజం చెపుతాం (న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం ప్రారంభమైన విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాలకవీడు మండలంలో పనిచేసే ఉపాధ్యాయులకు ఈనెల 20వ తారీకు నుంచి 24 వ తారీకు వరకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని పాలకవీడు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించే శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే ఉపాధ్యాయులు బోధనలో సులమతరంగా బోధించేందుకు వీలుగా విద్యార్థిని విద్యార్థులకు సరళంగా అర్థమయ్యే విధంగా బోధన అభ్యసన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ శ్రద్ధతో పాల్గొని విజయవంతం చేయాలని ఆశించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు బోధన మెలకువలను సరికొత్తగా బోధన పద్ధతులను నేర్చుకుని ఆచరించి విద్యార్థుల యొక్క సర్వతముఖాభివృద్ధికి తోడ్పడే విధంగా బోధనా అభ్యసన ప్రక్రియలు జరగాలని ఈ ప్రక్రియలో విద్యార్థులు చురుకుగా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు మేలుకోలు



నేర్చుకుని బోధన చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ యూసుఫ్ ధర్మరాజు బాబు రాంబాబు నాగరాజు కిరణ్ కుమార్ పాల్గొని మొదటి రోజు తెలుగు బోధన అభ్యసన ప్రక్రియలను మరియు రకరకాల బోధన పద్ధతులను విశదీకరించి ఉపాధ్యాయులకు చక్కటి సూచనలు అందించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో పాలకవీడు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందిలి.

# కరెంట్ షాక్ తో ఆదివాసి మహిళ మృతి అంత్యక్రియలు చేసిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ మరియు తుడుం దెబ్బ నాయకులు..

ఇచ్చోడ (నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలం గుబ్బ గ్రామం కి చెందిన పూసం అనసూయ బాయి (50 సం,,) ఇచ్చోడ లొ ఇంట్లో పనిమనిషి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది తన భర్త కూడా చనిపోవడం. అప్పటి నుండి తన కూతురు పుసం లక్ష్మీ (17 సం,) తో జీవనం కొనసాగిస్తుంది నిన్న రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది అయితే మృతదేహం ను పోస్టుమార్థం నిమిత్తం బోథ్ లో ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వచ్చారు ఆదివాసీ మృతురాలి కి కూతురు తప్ప ఎవరు లేకపోవడం తో అంత్యక్రియలు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు అయితే ఈ విషయం తెలుసుకున్న ఆదివాసీ నాయకులు మరియు తుడుం దెబ్బ నాయకులు , రిపోటర్ కొత్తూరీ లక్ష్మణ్ బోథ్ లోని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ను అంత్యక్రియలు చేద్దామని సంప్రదించగా స్థానిక మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు తుడుం



దెబ్బ నాయకులు కలిసి మృతదేహం కి పోస్టుమార్థం చేయించి స్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు ఇలా ఆదివాసి మృతదేహం కి అంత్యక్రియలు చేసిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ కి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శ

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 50 కేజీల బియ్యం బ్యాగుల అందజేత

జన్నారం, మే 20, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన దుమ్మల నర్సయ్య కుమార్తె వివాహానికి 50 కేజీల రైస్ బ్యాగు అందజేశారు.నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకొని మంగళవారం పీ సీ ఆర్ పౌండెషన్ ఆధ్వర్యం లో వారి ఇంటికి వెళ్లి రెండు బియ్యం బ్యాగులను పౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో పౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, ప్రశాంత్, కుమార్, కృష్ణ, రెడ్డి, ప్రవీణ్, దాసు,తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన భూక్యా జాన్సన్ నాయక్

జన్నారం, మే 20, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో ఆరు నెలలో క్రితం బీఆర్ఎస్ కార్యకర్త అయినటువంటి కామెర దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందారు.దుర్గయ్య సంఘటన మరువకముందే తన కూతురు అయినటువంటి కామెర మౌనిక సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మౌనిక అంత్యక్రియల కోసం తన వంతుగా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరం శ్రీనివాస్ , తేజావత్ భరత్ నాయక్ , భూక్య శ్రీనివాస్ , బైకం లక్ష్మణ్ , జాడి వెంకటేష్ , జునుగురు గణేష్



తదితరులు పాల్గొన్నారు..

# కరెంట్ షాక్ తో ఆదివాసి మహిళ మృతి అంత్యక్రియలు చేసిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ మరియు తుడుం దెబ్బ నాయకులు..

ఇచ్చోడ (నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండలం గుబ్బ గ్రామం కి చెందిన పూసం అనసూయ బాయి (50 సం,,) ఇచ్చోడ లొ ఇంట్లో పనిమనిషి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంది తన భర్త కూడా చనిపోవడం. అప్పటి నుండి తన కూతురు పుసం లక్ష్మీ (17 సం,) తో జీవనం కొనసాగిస్తుంది నిన్న రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందింది. అయితే మృతదేహం ను పోస్టుమార్థం నిమిత్తం బోథ్ లో ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వచ్చారు ఆదివాసీ మృతురాలి కి కూతురు తప్ప ఎవరు లేకపోవడం తో అంత్యక్రియలు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు అయితే ఈ విషయం తెలుసుకున్న ఆదివాసీ నాయకులు మరియు తుడుం దెబ్బ నాయకులు , రిపోటర్ కొత్తూరీ లక్ష్మణ్ బోథ్ లోని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ను అంత్యక్రియలు చేద్దామని సంప్రదించగా స్థానిక మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు తుడుం దెబ్బ నాయకులు కలిసి మృతదేహం కి పోస్టుమార్థం చేయించి స్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు ఇలా ఆదివాసి మృతదేహం కి అంత్యక్రియలు చేసిన మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ కి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడప నగేష్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, ఇచ్చోడ మండల వైస్ ఎంపీపీ జైలై జాకూ, ఇచ్చోడ పర్దన్ మండల అధ్యక్షుడు గెడం మధుకర్,కనక అమృత్ రావు బోథ్ మండల తుడం దెబ్బ అద్యక్షుడు, తుడం దెబ్బ నాయకులు సిడం మురళి కృష్ణ , ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జావిద్ , వజిద్ మరియు రిపోర్టర్ లక్ష్మణ్ మరియు చైల్డ్ వెల్ఫేర్ కో ఆర్డినేటర్ ఎర్రోల సతీష్ పాల్గొన్నారు. మరియు కో ఆర్థినేటర్ సతీష్ మృతురాలి కూతురు లక్ష్మీ కీ చదువుకి మరియు వసతి ఆశ్రయం అందిస్తాం అని తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పై అక్రమ కేసు నమోదును తీవ్రంగా ఖండిస్తున్నాము.



**- 17 నెలలు గడిచినా ఎన్నికల హామీలు మరిచిన అధికార పార్టీ**

**- 17 నెలల క్రితం జరిగిన ఘటన పై ఇప్పుడు కేసు నమోదు చేయడం కక్ష్య సాధింపు చర్య**

జన్నారం, మే 20, (నిజం చెపుతాం న్యూస్): ఈరోజు బీఆర్ఎస్ పార్టీ జన్నారం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సులవ జనార్దన్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక అబద్ధపు హామీలు రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా తులం బంగారం.మహిళలకు నెలకు రూ.2,500 పెన్షన్, నిరుద్యోగులకు నెలకు రూ. 4,000 భృతి, ఇలా అనేక అబద్ధపు 420 హామీలు ఇచ్చి మర్చిపోయారు. ఒకవైపు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతు కష్టం నీరుగారి పోతున్న నష్టపోయిన రైతుల కోసం ప్రభుత్వ పక్షాన కనీసం పంట నష్ట పరిహారంపై దృష్టి పెట్టకుండా అన్నం పెట్టే రైతన్నకు కనీసం భరోసా కల్పించడం మరచిపోతున్న అధికార నాయకులు అప్పుడెప్పుడో అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్దేశ్యపూర్వకంగా గొడవ చేసిన సంఘటనను ఇప్పుడు 17నెలల గడిచిన తరువాత మా నాయకునిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సిగ్గు చేటని ఎన్నికల్లో ఓడిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలకై స్పందిస్తూన్న జాన్సన్ నాయక్ పై పెట్టిన అక్రమ కేసుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు ఇచ్చిన హామీలపై పెడితే బాగుంటుందని ఇది కేవలం కక్ష్య సాధింపు చర్య అని ఇలాంటి కేసులు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులపైన పెట్టుకున్న మా పార్టీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతియలేరనీ డిల్లీ మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించినా గులాబీ శ్రేణుల ఉద్యమ స్ఫూర్తిని అధికార పార్టీ నాయకులు మర్చిపోవద్దని మా నాయకుడు కేసీఆర్ మరియు కేటీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన భూక్యా జాన్సన్ నాయక్ నాయకత్వంలో ఇంతకంటే రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సమస్యలకే ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు అధికార పార్టీపై ఉద్యమిస్తూనే ఉంటామని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజా పాలనా పేరిట పోలీసులను అడ్డం పెట్టుకొని కేసులు నమోదు చేస్తూ కక్షపూరిత రాజకీయాలు చేస్తూన్న వారు ఎంతటి వారైనా తగిన బుద్ధి చెప్తామని ఇప్పటికైనా అక్రమ కేసులపై ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీలపై పెట్టి ప్రజల మన్ననలు పొందాలని హితబోధ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు సీనియర్ నాయకులు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవారి సన్నిధిలో ఎంపీ గొడం నగేష్



తలమడుగు మే 20( నిజం చెపుతాం ప్రతినిధి ): జిల్లా ఎంపీ గొడం నగేష్ మంగళవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది వీరితో పాటు మధ్యప్రదేశ్ ఎంపీ హిమాద్రిసింగ్ త్రిపుర ఎంపీ బిప్లబ్ కుమార్ తో కలసి శ్రీవారిని దర్శించుకోవడం జరిగింది వీరితో పాటు తెలంగాణ బీజేపీ పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు తాటిపెల్లి గంగాధర్ సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ ఆల్క గణేష్ రాజేశ్వర్ ఉన్నారు

# స్టీల్ బ్యాంకు ను సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీవో రమేష్




లోకేశ్వరం,మే 20 (నిజం చెపుతాం )

లోకేశ్వరం మండలంలోని గడ్ చందా గ్రామంలో మంగళవారం స్టీల్ బ్యాంక్ ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ పాల్గొన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించడం కోసం గడ్ చందా లో స్టీల్ బ్యాంక్ ను ప్రారంభించారు. గ్రామస్తులు ఈ స్టీల్ బ్యాంకు ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ, పి ఎస్ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావ్, తాజా మాజీ సర్పంచ్ వెంకట్ రావ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్‌తో పేదలకు ఆర్థిక భరోసా.



ఇచ్చోడ మే 20: (నిజం చెపుతాం) ఇచ్చోడ మండలనికి చెందిన నందే నందినికి మంజూరు అయినా రూపాయలు 43వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మంగళవారం అందజేశారు. వైద్య ఖర్చుల వివరాలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సమర్పించి సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందాలని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, నాయకులు, సవాయి, రమేష్, నజీర్, రాజు, భరత్ తదితరులు ఉన్నారు.

# 12వ వారం కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ



జన్నారం, మే 20, (నిజం చెపుతాం న్యూస్): యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రంలో గత 12వారాలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతోంది. ఎండలు మండుటుండటంతో వార సంతకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనకల్ మాజీ ఎంపిటీసి రాగుల శంకర్, పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు ప్రశాంత్, కుమార్, తిరుపతి, రాము, నరేష్, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ డబ్బుల కోసం హత్యాయత్నం.

**- నిందితులకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం బోరిగామ గ్రామంలో ఈ ఘటనకు తీర్పు ఇచ్చిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు..**

నిజం చెప్పతాం న్యూస్: ఇచ్చోడమండలం ఉపాధి హామీ డబ్బుల కోసం అత్యాయత్నం చేసిన ఇద్దరు నిందితులకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకలోకి వెళితే. ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన బుర్ర విజయకుమార్, షేక్ మినాజ్ హైమద్ అనే నిందితులు శివరాత్రి పండుగ రోజున రాత్రి రెండు గంటల సమయంలో అదే గ్రామానికి చెందిన నరసమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి ఉపాధి హామీ డబ్బులు అడగగా మహిళ నిరాకరించడంతో ఆ మహిళ గొంతును కత్తితో మెడకపోయాక మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల ఇంటి వాళ్ళు రావడంతో గమనించిన నిందితులు పారిపోగా, మహిళ ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ గత సంవత్సరం ఏప్రిల్ 20 తేదీన కేసు నమోదు చేశారు. సోమవారం లైసెన్స్ ఆఫీసర్ జి .పండరి. కోర్టు డ్యూటీలో అధికారి రవీందర్ రెడ్డి సాక్షాలను ప్రవేశపెట్టగా కేసు రుజువు కావడం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు నిందితులకు ఐదు సంవత్సరాల కఠిన జైలు శిక్ష .వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు తీర్పించినట్లు ఎస్పీ తెలిపారు. సాక్షాలు ప్రవేశ పెట్టడంలో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేద్దాం

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నాన్న**

**- మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం నిర్వహన**



తలమడుగు మే 20 ( నిజం చెపుతాం ప్రతినిధి ): దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని రకాల చట్టాలను నిలిపివేయాలని లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వంతో తలపడేందుకు కార్మిక వర్గం సిద్ధమవుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నాన్న తెలిపారు మంగళవారం తలమడుగు మండల కేంద్రం లో సమ్మె ను విజయవంతం చెయ్యాలని పిలుపునిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు వారు మాట్లాడుతూ మే 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలని అన్ని రకాల వర్గాలను కోరడం జరిగింది కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పారిశ్రామిక అధిపతులు దోపిడీ వర్గాలకు కొమ్ము కాయడం కోసం కార్మికుల శ్రమను దోచి పెట్టాలని చూస్తుందని విమర్శించారు కార్మికుల 44 చట్టాలను కోడ్ లను మారుస్తాం అనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన ను పునరాలోచించాలని అలాగే కార్మిక వర్గానికి వ్యతిరేకం ఉన్న 4 లేబర్ కోడ్ లను సవరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఇందుకోసం పని గంటలు పెంచడం సంఘాల ప్రాధాన్యతను తగ్గించి యాజమాన్యాలకు హక్కులు సులభతరం చేయడం అంటే కార్మికులను మోసగించడమేనని అన్నారు. ఇలాంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా సిఐటియు ఇతర సంఘాలను కలుపుకొని పోరాటాలకు సిద్ధపడుతుందని తెలిపారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటై శ్రమజీవులకు మేలు చేసే నిర్ణయాలు కన్నా కీడు చేసే నిర్ణయాలు ఎక్కువగా చేస్తున్నాయని విమర్శించారు వీటిన్నింటికీ నిరసనగా మే 20న తలపెట్టిన సమ్మెలో కార్మిక వర్గమంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు కళావతి లక్ష్మి మంజుల రాధా గంగమ్మ పద్మ లలిత ప్రేమల తదితరులు పాల్గొన్నారు

# తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలపై కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి ప్రభుత్వ పథకాల ద్వారా అక్రమంగా లబ్ధి పొందే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు.సోమవారం రాత్రి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, కొన్ని చోట్ల పథకాల లబ్ధి కోసం కొందరు వాస్తవాలకు విరుద్ధంగా మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుశ్చర్యలను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు శాఖలతో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇలాంటి తప్పుడు ధ్రువీకరణ పత్రాల నిర్ధారణ కోసం గ్రామ, వార్డు స్థాయిలలో సమగ్ర తనిఖీలు చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసిన అధికారులు, వాటిని వినియోగించి లబ్ధి పొందినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుక




భద్రాచలం మే 20 నిజంచెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: జూనియర్ ఎన్టీఆర్ కి అభిమానులే కవచకుండల అనిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ అన్నారు. మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ 42 వ పుట్టినరోజు సందర్భంగా టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాయి, మణిదీప్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డు నందు ఉన్న సరోజినీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ముందుగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.నేటి నుండి భద్రాచలంలో టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్, కోశాధికారి అనిల్, జాయింట్ సెక్రటరీ అరవింద్, ఎక్సక్యూటివ్ మెంబెర్స్.దుర్గాప్రసాద్,కర్రీవిజయ్,కొల్ల విజయ్ పార్థు, అభిరామ్, రాజు, శ్రీను, సంపత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎస్.ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు ప్రారంభోత్సవం




పాలేరు, మే 20 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలం మంగాపురం తండా లో ఇంటి ముత్యాలమ్మ తల్లి (తుల్జా భవానీ) పండుగ సందర్భంగా ఆ గ్రామ యూత్ ఆధ్వర్యంలో పి. ఎస్. ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవింద రావు, బాలాజీ నాయక్, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, సీత్యా నాయక్, రాధాకృష్ణ, కోటేశ్వరరావు ప్రజలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాహశీల్దారు టి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్స్ ప్రెస్ క్లబ్ మిత్ర బృందం




మే 20నిజం చెపుతాం న్యూస్ జూలూరుపాడు

వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తూమాటి శ్రీనివాస్ ని మండలనూతన ప్రెస్ క్లబ్ సీనియర్స్ టీం అధ్యక్షులు కొలిపాక చంద్రశేఖర్ అన్న అధ్యక్షతన మండల ప్రెస్ క్లబ్ సీనియర్స్ టీం అందరూ కలిసి తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మండల సమస్యలపై చర్చించడం జరిగింది అదే విధంగా మండల అధికారులు ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి ని, మరియు మండల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ సతీష్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జూలూరుపాడు మండల సీనియర్స్ ప్రెస్ క్లబ్ బృందం.

# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదివేల ఆర్థిక సహాయం

**- మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని హామీఇచ్చిన కాంగ్రెస్ నాయకులు**



పాలేరు, మే 20 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి లో మండలం లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలకు రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక సహాయాన్ని మృతుల కుటుంబాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మీసా ముత్తయ్య, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, కట్టెకోల నాగార్జున, ఎస్.కె. ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మరణించిన వారి వివరాలు

నేలకొండపల్లి. 1) కాసాని వెంకన్న, 2) గోవర్ధన్ సింగ్, చెరువుమాదారం. 1) మేకల రాములు, 2) సురేపల్లి ధనయ్య, బోదులబండ. 1) ఎస్కే సొందు, 2) వడ్రాల రాంబాబు 3) పరాల భూపాల్,

పైనంపల్లి. 1) చింత సౌభాగ్యం, ముఠాపురం,1) విజయ, 2) సక్రియ, అను వీరికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పవర్ లిఫ్టర్ మోడెం వంశీకి 80000 ఆర్థిక సహాయం అందించిన భద్రాచలం ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు

### - భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి రామిరెడ్డి



భద్రాచలం మే 20 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీకి భద్రాచలం ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరూ కలిసి. 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. విషయానికొస్తే మే 5వ తారీకు నుండీ 12వ తారీకు వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన అంతర్జాతీయ ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మోడెం వంశి ఇరవై దేశాలతో పోటీపడి, మన భారతదేశానికి బంగారు పతకాలు సాధించడమే కాకుండా, స్ట్రాంగ్ మెన్ టైటిల్ని కూడా సాధించడం జరిగింది. ఇది వరకు గెలుచుకున్న రెండూ అంతర్జాతీయ పోటీల పతకాలు తో బాటుగా ఇప్పుడు గెలుచుకున్నది మూడోవ అంతర్జాతీయ పోటీల పతకాలు. అయితే ఈ పోటీలకు, ఎంపికైన క్రీడాకారుడు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకు ఎంట్రీ ఫీజు నిమిత్తం 80,000 రూపాయలు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజనుడు అయిన మోడెం వంశీ కి భద్రాచలంలోని ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరూ కలిసి ఈ ఫీజు మొత్తాన్ని చెల్లించడం జరిగింది. గతంలో కూడా డాక్టర్లందరూ కలిసి మోడెం వంశీని సౌత్ ఆఫ్రికా సన్ సిటీ లో జరిగిన పోటీలకు వెళ్లేటప్పుడు కూడా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మోడెం వంశీ కి సహాయం చేసిన భద్రాచలం ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరి పట్ల భద్రాచలం ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మోడెం వంశీ మాట్లాడుతూ నాకు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు . అంతేకాకుండా భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జీవీ రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజీ , గుగులోతు శోభన్ నాయక్ ల సహకారం వల్లనే తను ఈ విజయాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

## చింత సౌభాగ్యమ్మ కుటుంబానికి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం



పాలేరు, మే 20 ( నిజం చెపుతాం న్యూస్) పైనంపల్లి గ్రామానికి చెందిన చింతా సౌభాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి మరణాన్ని చింతిస్తూ కుటుంబ సభ్యులకు శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద వారి వ్యక్తిగత సహాయకులు దేవరపల్లి శ్రీనివాస రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ నేలకొండపల్లి వెన్నపూసల సీతారాములు ద్వారా 10, 000/- వేల రూపాయలు సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, మరియు మాజీ జడ్పీటీసీ కుక్కల హనుమంతరావు, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, పైనంపల్లి మాజీ పిఏసిఎస్ నల్లాని మల్లికార్జున రావు, మాజీ ఎంపీటీసీ యడవల్లి సైదులు, మారగాని అంజయ్య, కుక్కల నరేష్, గండారపు బాలకృష్ణ, రెడ్డిమళ్ళ మోహన్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ శేరిలింగంపల్లి ఇంచార్జి గా శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం



శేరిలింగంపల్లి, మే 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - బిఎస్పీ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా మియాపూర్, మక్త గ్రామానికి చెందిన శంకరోళ్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయినట్లు అయన తెలిపాడు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు, నాపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన%శీ%దుకు జిల్లా ఇంచార్జి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి పల్లి లో పార్టీ నీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని, అందుకు అందరి సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ఎం. నాగరాజు, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు చిన్న,, వై. లక్ష్మి, వై. నాగేశ్వర్ రావు, సురేఖ, బాబూఖాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీ నియమనిబంధనలకు కట్టుబడి పని చేస్తామని

## కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

### - సిఐటియు టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన..




భద్రాచలం మే 20. నిజంచెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు నాయకులు గడ్డం స్వామిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల ఉద్యోగుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేస్తోందని, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల కార్మికులను ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం దాసోహం చేస్తోందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు ఎలక్ట్రికల్ నాయకులు కొలగాని రమేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును విద్యుత్ ఉద్యోగులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్ కుమార్, ఎస్ అజయ్ కుమార్, టీ ముత్తయ్య, అప్పారి రాము, డి రామకృష్ణ, చంద్ర లీల, వెంకటలక్ష్మి, జి రామరాజు, మురళీకృష్ణ,బండి ప్రసాద్, రవి, సీతారాములు, కొనసా రవి ఇంకా సిఐటియు అనుబంధ సంఘాల రంగాల నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మే 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసాలో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీతో కలిసి మైనారిటీ మహిళలకు కుట్టు మెషిన్లను పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఇంట్లోనే మైనారిటీ మహిళలకు ఉపాధి కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పద్మారావు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## -బిఎస్పీ చర్ల మండల అధ్యక్షులుగా... కొండా చరణ్ నియామకం

### -నియోజకవర్గ అధ్యక్షులు.. కుమ్మరి రాంబాబు





చర్ల మే 20 (నిజం చెపుతాం )చర్ల మండలంలోని బీఎస్పీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మంగళవారం జరిగింది ఈ సమావేశానికి బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఉద్యమ అవసరాల రిత్యా చర్ల మండల బీఎస్పీ అధ్యక్షులుగా కొండా చరణ్ న్ని నియమించడం జరిగిందని తెలిపారు చర్ల మండలాన్ని వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ప్రతిష్టంగా తీసుకుందని బహుజన సమాజ్ పార్టీ చర్లలో గెలిచే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు చర్ల మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం చర్ల మండలంలో బిఎస్పి రాజ్యాధికారంలోకి తీసుకురావడం కోసం బీఎస్పీ తీవ్రంగా పని చేస్తుందని అందులో భాగంగానే జిల్లా నాయకుడుగా ఉన్న కొండా చరణ్ న్నిచర్ల మండలంలో తిరిగి నియమించడం జరిగిందని తెలిపారు కచ్చితంగా కొండా చరణ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకత్వం నిరంతరం ప్రజలకు మరింత చేరువుగా అందుబాటులో ఉంటుందని అందుకోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు బహుజన ప్రజానీకం పార్టీని ఆదరించాలనీ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్ భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి చర్ల మండల ఇన్చార్జి చల్లగుండ్ల సతీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

## చెట్ల కొమ్మలు విరిగిపోయి విద్యుత్ వైర్లపై పడిపోవడంతో



అంబర్పేట్:మే 20( నిజం చెపుతాం ) స్థానికులు నిన్న రాత్రి కురిసిన వర్షానికి న్యూ పటేల్ నగర్ లో చెట్టు కొమ్మ విరిగి విద్యుత్ వైర్లపై పడడం జరిగింది ఎవరికి ఏం కాలేదు వెంటనే విషయాల్ని అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురాగా , వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సంబంధిత ఆర్టికల్చర్,మరియు విద్యుత్ సిబ్బందిని పిలిపించి చెట్ల కొమ్మలను తొలగింప చేయించడం జరిగింది, మరియు విద్యుత్ సిబ్బందితో తెగిపడిన వైర్లకు మరమ్మత్తులు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, సద్దాం, సంతోష్ చారి, మరియు స్థానిక బస్తి నాయకులు గట్టయ్య, నరసింహ,ఉపేంద్ర చారి, రాజేందర్,తదితరులు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మరబోయిన రవి యాదవ్.



శేరిలింగంపల్లి, మే 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు 20/05/2025 తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్న ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి కలవడం జరిగింది. కేటీఆర్ మాట్లాడుతూ 25వ వార్షికోత్సవం 25 కార్స్ తో చేయడం చాలా బాగా అనిపించింది మీరు పార్టీ కోసం చేసిన సేవలు పార్టీ ఉన్నన్ని రోజులు మిమ్మల్ని మరవదు అని చెప్పుకొచ్చారు. శేరిలింగంపల్లి లో బీఆర్ఎస్ పార్టీ కి మళ్ళీ పూర్వ వైభవం తీసుకొచ్చారు ఇలానే పార్టీ ని ఇంకా ముందుకు తీసుకొని రావాలి. ప్రజలలో చైతన్యం బాగా తెస్తున్నారు యువత కూడా నీ వెంబడి చాలా ముందుకు వస్తుంది అని చెప్పుకొచ్చారు. శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ మాకు మీరే ఆదర్శం మీ వెంటే మీ బాటలో నడవడం నాకు చాలా సంతోషంగా ఉంది మా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నంతవరకు మా సాయిశక్తుల పార్టీ కోసమే పని చేస్తామని కేటీఆర్ తో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే ఎన్. రాములు, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్ , శంకర్ తదితరులు పాల్గొనడంజరిగింది.

## ఫిరోజ్ నగర్ భూములలో చిత్ర - విచిత్రాలు

### - చూసి చూడనట్టు రెవెన్యూ యంత్రాంగం..



| | | | | |
|---|---|---|---|---|
| 100 Shaurpu Narsimmulu | Ramulu | 567/2 | 0.17 | A5/6095/67 |
| 101 Vade Mallaiah | Ramaswami | 567/3 | [illegible] | A5/6094/67 |
| 102 Matta Ramulu | Ramaswami | 567/6 | 0.29 | |
| 103 Vadla Mallaiah | | 567/8 | 1.25 | |
| 104 Jangaiah | Lingaiah | 568/9 | 5.38 | A5/6097/67 |
| 105 Baoula Madaru | Ramaiah | 567/4 | 0.24 | A5/3096/61 |
| 106 Kalakonda Laxmaiah | Venkaiah | 567/7 | 1.10 | |
| 107 Sapaee Jangaiah | Venkaiah | 567/10 | 1.00 | A6/1654/76 |
| 108 Kalakonda Ramaiah | Venkaiah | 567/11 | 1.00 | A6/1654/76 |
| 109 Kalakonda Kashaiah | Pedda Jangaiah | 567/12 | 1.00 | A6/1654/76 |
| 110 Pallei Ramaiah | Madaru | 567/13 | 1.00 | A6/1654/76 |
| 111 Chakali Muthaiah | | 567/14 | 1.30 | A6/1654/76 |
| 112 Verukali shailu | Ramaiah | 630/82 | 1.30 | |
| 113 Yeme Jangaiah | Durgaiah | 630/3 | 1.30 | |
| 114 Mangali Chennaiah | Ramalingaiah | 630/4 | 1.30 | |

"ATTESTED"
SUB-REGISTRAR
KALWAKURTHY

మాడ్గుల మే 20 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామ రెవెన్యూ శివారులోని ఫిరోజ్ నగర్ గ్రామ సమీపంలోని సర్వే నెంబర్ 568/9 లో 5 -38 గుంటల భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారంగా లావుని పట్టగా పాత రికార్డుల్లో ఉందని ఈ భూమిపై ఎలాంటి లావాదేవీలు జరగదని గతంలోని ఇక్కడ విధులు నిర్వహించిన తాహాసిల్దార్లు ప్రోహిబి టెడ్ జాబితాను కల్వకుర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి పంపినట్టు గ్రామస్తులు కొంతమంది చెప్పారు. అలాంటి భూమి ధరణి రాకతో రెవెన్యూ అధికారుల తప్పిదంతో ప్రస్తుతం ఈ భూమి ఇనాం భూమిగా మారిందని గ్రామస్తులు చెప్పారు. ఇది అదునుగా భావించి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇనాం పట్టాగా మార్చుకొని అతని పేరు మీద పాస్ పుస్తకం ఓ ఆర్ సి సైతం అధికారుల అండదండతో తెచ్చుకొని ఇతరులకు అమ్మినట్టు కూడా గ్రామంలో పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి ఈ సర్వే నెంబర్ లోని భూమిని పరిశీలించి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కొంతమంది గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల మే 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్ధపల్లి గ్రామానికి చెందిన గ్యార కనకయ్య సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొప్పుల శివకుమార్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి కనకయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్టు గ్రామ తాజా మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య (చంటిబాబు) చెప్పారు.ఈ కార్యక్రమంలో బీరెల్లి రామస్వామి, కొప్పుల శ్రీరాములు గౌడ్, గ్యార శ్రీకాంత్,పందుల శ్రీకాంత్ గౌడ్, పందుల భారత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జియాగూడ శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు...

### - సంతానం లేని వారికి గరుడ ప్రసాదం పంపిణీ...

గండిపేట్, మే 20 (నిజం చెపుతాం): జియాగూడ లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా రెండవ రోజు జరిగాయి. శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతాయని అందులో ముఖ్యంగా మంగళవారం గరుడ ప్రసాదం కార్యక్రమం కూడా జరిగింది. సంతానం లేని దంపతులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని గరుడ ప్రసాదం తీసుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్టీ చారి, శ్రీనివాస రంగనాథ్ చార్యులు, శేషాచార్యులు, బద్రి చార్యులు



స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సీఎం గారి పర్యటన సభాస్థలాల గురించి చర్చించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

### - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
### - జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కా ర్
### ఖేడ్ ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డిసంగారెడ్డి జిల్లా

నారాయణఖేడ్ ప్రతినిధి మే 20(నిజం చెపుతాం(
ఈ నెల 23న జహీరాబాద్ లో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి గారి పర్యటన ఏర్పాట్ల గురించి చర్చించిన తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జహిరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్,నరాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గానికి ఆర్ఓబి, నిమ్జ్ రోడ్డుతో పాటు ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన కార్యక్రమం వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా




మంగళవారం రోజు సీఎం గారి పర్యటన సభ స్థలాల గురించి చర్చించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
ఈ కార్యక్రమంలో వారితోపాటు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్,సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండగ జరిగేలా కృషి చేయాలి.

### సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి. జిల్లా - కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 20 (నిజం చెపుతాం)బక్రీద్ పండగను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్. పి. యోగేష్ గౌతమ్ బక్రీద్ పండుగ పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, ఎస్పీ సమీక్షించారు. కలెక్టర్, ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్థక శాఖ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. పశువులకు తగిన




షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటది వెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. మస్జీద్, ఈద్గాల దగ్గర శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.ఈ సమావేశంలో. డి. ఎస్. పి. లింగయ్య, జిల్లా మైనారిటీ అధికారి రషీద్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ లు,పోలీస్ అధికారులు,జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు అబ్దుల్ ఖాదర్, ఎంఐఎం సదర్, యూసుఫ్ తాజ్, కాంగ్రెస్ ప్రతినిధి సరఫరాజ్ అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 18,837 మంది విద్యార్థులు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20 (నిజం చెపుతాం):- మే 22 నుంచ ప్రారంభం కానున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో మొత్తం 18,837 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. వీరి కోసం మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,095 కాగా, ఒకేషనల్ విద్యార్థులు 1,420 హాజరుకానున్నారు.



# వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 20 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో జిల్లాలోని అన్ని కేజీబీవి పాఠశాలల విద్యార్థినులకు ఈ నెల 5 నుంచి కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం సోమవారం సాయంత్రం ముగిసింది. ముగింపు సందర్భంగా కలెక్టర్ శిక్షణ శిబిరాన్ని సందర్శించగా క్రాఫ్ట్, డ్రాయింగ్, గణితం, కంప్యూటర్, యోగా,నృత్యం, యంగ్ ఓరెంటెడ్ క్లబ్,లెర్నింగ్ కమిట్ మెంట్, కాన్వర్జేషన్, గ్రూప్ డిస్కషన్స్, మై లీడర్ షిప్ లలో పొందిన శిక్షణను విద్యార్థినిలు కలెక్టర్ ముందు ప్రదర్శించి చూపించారు. అన్ని విభాగాలలో విద్యార్థినులు పొందిన శిక్షణ నైపుణ్యాలను చూసిన కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ 15 రోజులలో పొందిన శిక్షణ కంటే అదనంగా ఇంకా ఏం ఉంటే బాగుంటుందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అందరూ చాలా శ్రద్ధతో చక్కగా శిక్షణ తీసుకున్నారని, శిక్షణ ముగించుకున్న వారంతా మళ్ళీ జూన్ 1 న పాఠశాలలకు తొలిరోజే రావాలని




కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఓ గోవిందరాజులు, కస్తూర్బా పాఠశాల ఎస్. ఓ. శ్వేత, అధికారులు యాదయ్య శెట్టి, పాఠశాల ఉపాధ్యాయినిలు, శిక్షణా సిబ్బంది పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ అంతరాయం

చెట్లు విరిగి ఇండ్లపై పడటంతో తీవ్ర నష్టం సంగారెడ్డి జిల్లా
నారాయణఖేడ్ ప్రతినిధి మే 20(నిజం చెపుతాం)
నారాయణఖేడ్ మండల పరిధిలోని పల్లుతండలో
మంగళవారం తేదీ 20బి 06బి2025 నాడు కురిసిన భారీ వర్షం,ఈదురు గాలులకు గాను పల్లుతండ గ్రామ పంచాయతీ పరిధిలోనీ 11 కెవి విద్యుత్ స్తంభాలు 10 విరిగి విద్యుత్ అంతరాయం కలగటం జరిగింది ఈదురు గాలులతో ఇంటి పై రేకులు ఎగిరి పోవటం ఇంట్లో ఉండే వంట సరుకులు తడిసి నష్టం జరిగిందని,చెట్లు విరిగి ఇంటిపైన పడటంతో తీవ్ర నష్టం జరిగింది అని పోతన్ పల్లి , ర్యాకల్ గ్రామాలలో విద్యుత్ తీగలు తెగిపడి పోవటంతో విద్యుత్ తీవ్ర అంతరాయం కలిగింది అని నారాయణఖేడ్ మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీ బాయి రవీందర్ నాయక్ తెలియజేశారు. వారి పిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు నారాయణఖేడ్ గిర్దవర్ మాధవరెడ్డి,విద్యుత్ అధికారులు తండాకు వచ్చి చూసి ప్రభుత్వం తరుపున నష్ట పరిహారం అందే విధంగా చూస్తామని తెలియజేశారు వారితో



పాటుగా మాజీ ఉప సర్పంచ్ జాదవ్ మారుతి నాయక్, ధంలా నాయక్ ,శంకర్ నాయక్ తదితరులు , తండా వాసులు పాల్గొన్నారు........

# లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి'

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20 (నిజం చెపుతాం):- పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని, వాటిని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్లోని ఎన్టీఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.




# సమస్యల పరిష్కారంకు మధ్యవర్తిత్వమే మార్గం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20 (నిజం చెపుతాం):- సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం ప్రాధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. నగరంలోని దుబ్బ రోడ్డులో గల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మీ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.




# కోర్టులో ఉద్యోగం పేరిట మోసం.. సీపీకి ఫిర్యాదు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20 (నిజం చెపుతాం):- కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 9లక్షలు తీసుకుని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ రూరల్ మండలం లింగితండాకు చెందిన తేజావత్ పీరుకు సిరికొండ మండలం చీమనపల్లికి చెందిన మాలావత్ మోహన్ దూరపు బంధువు. తేజావత్ పీరుకు ముందుగా పోస్ట్ ఆఫీస్ లో ఉద్యోగం అని చెప్పి రూ 4 లక్షలు తీసుకుని నకిలీ అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చాడు. తర్వాత కోర్టులో ఉద్యోగం అని చెప్పి మరో రూ. 5లక్షలు తీసుకుని నకిలీ అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చాడు. మళ్లీ మోసం చేశాడని నిర్ధారించుకుని సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# 1488 రోజులుగా అన్నార్తులకు, అన్నదాన కార్యక్రమం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్
### - పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు విరాళాలు అందిస్తున్న దాతలు

వేములవాడ మే 20 (నిజం చెపుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1488 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో మంగళవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా డాక్టర్ రైకనపాట సాయికిరణ్ వేదశ్రీ దంపతులు,రైకనపాట శ్రీనివాస్ దేవలక్ష్మి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి



వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ మే 20 (నిజం చెపుతాం)దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలసి స్వామివారిని దర్శించుకొనేందుకు ఆలయంలోకి చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు స్వస్తి వేద మంత్రాలతో స్వాగతం పలికారు.స్వామివారి దర్శనానంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా ఆలయ ఈవో వినోద్ శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాలు అందజేశారు.తర్వాత ఆలయ ఆవరణలో వేములవాడ నుంచి ముంబై వెళ్లేందుకు రెండు ఏసీ ఆర్టీసీ బస్సులు ప్రారంభించారు.

# వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ సాయం




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)

మే 20: -వైద్యం, విద్యకు రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ సహాయపడుతుంది అందులో భాగంగా మంగళ వారం డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ఆవరణలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ బుల్ ట్రస్ట్ కార్యాలయంలో సుమారు ఒక లక్ష 25 వేల రూపాయలు విలువ చేసే సహాయాన్ని అందించారు. ఎంబీఏ చదువుతున్న విద్యార్థికి ల్యాప్ టాప్, డిగ్రీ చదువుతున్న నలుగురు విద్యార్థులకు స్కాలర్, మధు మేహ వ్యాధితో బాధపడుతున్న ఐదేళ్ల బాబుకు 3 నెలలకు సరిపడ మందులు, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఒక మహిళకు 3 నెలలకు సరిపడ్డ మందులు మొత్తం అన్ని కలిపి ఆ ఏడుగురుకి లక్ష ఇరవై ఐదువేలు రూపాయలు విలువ చేసే సేవా కార్య కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ ఆడిటర్, రెడ్ కాన్వెంట్ పూర్వ విద్యార్థి తాళ్లూరి శ్రీనువాసు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య లకు సంబంధించిన సేవా కార్యక్రమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాయని, బాగా చదువుతున్న విద్యార్థులను వీలైనంత వరకు ట్రస్ట్ ద్వారా తమ పూర్వ విద్యార్థుల సహకారంతో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి ఎన్ కళ్యాణి, ఎ సరళ తదితరులు పాల్గొన్నారు.

# బడ్డీ కోట్లు తొలగింపుతో సరి..

**- వర్షపు నీటికి అడ్డంకులు**

**- రోడ్లపై నిలిచిపోతున్న వర్షపు నీరు**



మచిలీపట్నం, మే 20,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.భారీవర్షాలు కురిసినప్పుడు రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడం సర్వసాధారణం.కొద్దిపాటి వర్షాలకు సైతం కూడా వర్షపు నీరు రహదారులపై నిలిచిపోతుంటే అర్థం ఏమిటి.డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదని అర్థం.ఎప్పటికప్పుడు డ్రెయినేజీలలో పూడికలు తీస్తుంటే వర్షాలు కురిసినపుడు వేగంగా వర్షపు నీరు డ్రైనేజీలు ద్వారా వేగంగా వెళ్లిపోతాయి.అప్పుడే రోడ్లపై వర్షపు నీరు నిలిచి ఉండే అవకాశాలు తక్కువగా వుంటాయి.కానీ మచిలీపట్నంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్న విమర్శలు ఇప్పటివి కాదు.దశాబ్దాల తరబడి వినిపిస్తున్నవే.ప్రధాన సమస్య ఏమిటంటే పట్టణంలో చాలా రోడ్లు కంటే కూడా డ్రైనేజీలు ఎత్తులో వుండటమే.దీనికి అనేక కారణాలు ఉన్నాయి.మురుగు నీరు సక్రమంగా పారాలన్నా,వర్షపు నీరు రోడ్లపై నిలబడి వుండ కుండా ఉండాలన్నా ముందు డ్రైనేజీలు రహదారులకంటే కాస్త ఎత్తు తక్కువలో ఉండాలి.అప్పుడే ఎంత భారీ వర్షాలు కురిసినా ఇబ్బందులు ఉండవు.ఇటీవల కాలంలో పట్టణంలో డ్రైనేజీలపై ఉన్న బడ్డీ కొట్లను కార్పొరేషన్ అధికారులు తొలగించారు.అలాగే కొన్ని చోట్ల ఆక్రమణలను సైతం తీసివేశారు.అంతవరకు బాగానే ఉంది.అసలు చేయాల్సిన పనులు మాత్రం చేయలేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి వెంబడి వ్యాపారస్తులు డ్రైనేజీలుపై చాప్తాలను ఏర్పాటు చేసుకున్నారు.ఈ చప్తాలు రొడ్డుకంటే ఎత్తులో ఉండటం విశేషం.కొన్ని చోట్ల మాములుగా వున్నప్పటికీ,కొన్ని చోట్ల మాత్రం రోడ్డు కంటే కూడా ఎత్తులో వుంటున్నాయి.ఇక్కడే సమస్య ఎదురవుతొంది.భారీ వర్షాలు కురిసి నప్పుడు వర్షపు నీరు రోడ్లపై నిలబడి పోతోంది.ఎప్పటి కప్పుడు వర్షం పడగానే నీరు డ్రైనేజీలు ద్వారా వేగంగా వెళ్లిపోతుంటే సమస్య వుండదు.కానీ పట్టణంలో ఆ పరిస్థితి కనిపించటం లేదు.ఇది ఎప్పటి నుండో ఉన్న ఇబ్బందే.ఇటీవల ఆక్రమణలను తొలగించే టప్పుడు దీనిపై కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టక పోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.ప్రక్షాళన చేసేటప్పుడు సంపూర్ణంగా ఉండాలి.కానీ అరకొర పనులు చేస్తే ఉపయోగం ఏమివుందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.బందరులో గత మూడు,నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు రోడ్లపై నిలిచి పోతున్నాయి.వ్యాపారస్తులు వారి సౌకర్యార్థం ,వారికి నచ్చిన విధంగా చాప్తాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.కానీ దీనిని గమనించి ఎప్పటి కప్పుడు నిబంధనలకు విరుద్ధంగా వున్న వాటిని తొలగించాల్సిన కార్పొరేషన్ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు షాపుల ముందు పెద్ద ఎత్తున చప్తలు ఏర్పాటు చేసుకుంటూ పోతుంటే, ఇంక కార్పొరేషన్ అధికారులు ఉన్నది ఎందుకు అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాబోయేది వర్షాకాలం .దీనిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా అధికారులు స్పందించి వర్షపు నీరు సక్రమంగా డ్రైనేజీలు ద్వారా వెళ్ళిపోయే టట్లు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ధర్నా...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 20: -కార్మికుల మెడకు ఉరితాడైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీసం 26 వేలు చెల్లించాలని, కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజేషన్ చేయాలని, డిమాండ్ చేస్తూ మంగళవారం కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్యాలయం కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అలాగే అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్, యనిమేటర్లు వంటి స్కీం వర్కర్ల అందరిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రైతుల పంటల గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు వేతనం 600 చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు ఈ ధర్నాని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను పరిశ్రమల యాజమాన్యాలకు, కార్పొరేట్లకు, మోడీ ప్రియ మిత్రులకు లాభదాయకమని, దేశంలో కష్టించి పనిచేసే 90 శాతం మంది ప్రజాలైన కార్మిక వర్గానికి, ఉద్యోగులకు, అసంఘటితరంగ కార్మికులకు ఉరితాడు వంటివని విమర్శించారు. ఇవి అమలులోకి వస్తే ఇప్పటి వరకు కార్మికుల హక్కులైన పర్మినెంట్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి, ప్రమాద నష్టపరిహార చెల్లింపు, సమాన పనికి సమాన వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రద్దు చేయడబతాయని తెలిపారు. బ్రిటిష్ పాలన రోజులో బానిస బ్రతుకులు తిరిగి రాబోతున్నాయని కార్మిక వర్గాన్ని హెచ్చరించారు. అందువల్ల కేంద్రంలో ఉన్న 11 కార్మిక సంఘాలు ఉమ్మడిగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేసి ఈ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయించుకోవాలని ఉద్యోగులకు కార్మికులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకట్రావు, ఆశా వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి భారతి, ఆటో వర్కర్స్ యూనియన్ ప్రకాశరావు, పెంక్షనర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు, వివోఏ జిల్లా ఉపాధ్యక్షురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కారణంగా బ్రిడ్జిలకు గడ్డర్లు లేపే ప్రక్రియ తాత్కాలికంగా వాయిదా

**ఎప్రయాణికుల, వాహనదారులు యదావిధిగా సామర్లకోట నుంచి కాకినాడ కెనాల్ రోడ్డు ప్రయాణాలు సాగించవచ్చు**

**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



కాకినాడ, మే 20 (నిజం ప్రతినిధి):

సామర్లకోట నుంచి అచ్చంపేట వరకు నిర్మిస్తున్న భారత్ మాల జాతీయ రహదారి నిర్మాణపనుల్లో భాగంగా బ్రిడ్జిలకు గడ్డర్లు లేపేందుకు ఈ నెల 21 నుంచి 24 వరకు సామర్లకోట నుంచి కాకినాడ కలెక్టరేట్ వైపుకు వచ్చే కెనాల్ రోడ్డు ట్రాఫిక్ మళ్లింపు వర్షాల కారణంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సామర్లకోట నుంచి కాకినాడ వచ్చే రోడ్డు ముత్యాలమ్మ గుడి దగ్గర ఓవర్ బ్రిడ్జి గడ్డర్ లాంచ్ పనులు 4 రోజులు ట్రాఫిక్ నిలుపుదల చేయడానికి నిర్ణయం చేయగా వర్షాలు కురుస్తున్న కారణంగా గడ్డర్లు లేపే సమయంలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ గడ్డర్లు లేపే ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సామర్లకోట నుంచి కాకినాడకు వచ్చే కెనాల్ రోడ్డులో వాహనాల రాకపోకలు యధావిధిగా సాగుతాయన్నారు. ఈ మార్పును ప్రయాణికులు, వాహనదారులు గమనించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ ...

**- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి "**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 20:-పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుందని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. వలసపాకాల లోని తమ స్వగృహం లో "పిల్లి" దంపతులు పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.కరప మండలం లో అరట్లకట్ట గ్రామానికి చెందిన యారామాటి లక్ష్మి కి రూ.25100లు, వేలంగి గ్రామానికి చెందిన పెంకె రామ కృష్ణ కి 43,843లు,పెనుగుదురు గ్రామానికి చెందిన గుత్తుల వెంకట రావు కి రూ.32,889లు కాకినాడ రూరల్ మండలం లోతూరంగి గ్రామానికి చెందిన చొక్కా ఎల్లయ్య కి రూ.20350లు, సూరాడ మల్లీశ్వరి కి రూ.40000లు ,గైగోలుపాడు గ్రామానికి చెందిన గంజా శ్రీనివాస్ కి రూ.33,752 లు, ఇంద్రపాలెం గ్రామానికి చెందిన అనుసూరి వెంకట రమణ కి రూ.64, 415లు, వాకలపూడి గ్రామానికి చెందిన కొండెల లక్ష్మి కి రూ.20,000లు మొత్తంగా లబ్ధిదారులకు రూ.2,80,349 ల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా పిల్లి దంపతులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా ఒరిజినల్ బిల్లులు, సంబంధిత పత్రాలు సిద్ధం చేసుకుని తమకు గానీ,తమ పార్టీ నాయకులకు గానీ అందజేస్తే వాటిని సీఎంఓ కార్యాలయానికి పంపించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల మడుగు వాగు పరిశీలన చేసిన బాపట్ల ఎమ్మెల్యే



మరియు జిల్లా కలెక్టర్ బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల జిల్లా బాపట్ల మండలం జిల్లెలమూడి గ్రామం వద్ద నల్లమడ వాగు పరిశీలించి, తీసుకోవలసిన చర్యలు,మ్యాప్ ద్వారా వివరిస్తున్న జిల్లా అధికారులు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా, డ్రైనేజీ శాఖ అధికారులు తదితర కూటమి నాయకులు పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కొలతల దినోత్సవం




హైదరాబాద్ (నిజం చెపుతాం)20 తెలంగాణ రాష్ట్ర లీగల్ మెట్రాలజీ కార్యాలయంలో (హైదరాబాద్) రాజేశ్వర్ అసిస్టెంట్ కంట్రోలర్, మరియు ఇతర ఇన్స్పెక్టర్లు మరియు తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య క్యాట్కో అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య, గౌరవ అధ్యక్షులు వేముల గౌరీ శంకర్రావు,సంయుక్త కార్యదర్శి కె. విశ్వేధర్ రాజుగారు, కలసి "కొలతలు అన్నివేళల్లో అందరి కోసం" అనే నినాదంతో కొలతలు అనేవి వినియోగదారుడికి నిత్యజీవితంలో ఒక భాగం పారదర్శకంగా నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండాలి అందుకు ప్రభుత్వాలు ప్రభుత్వాధికారులు కృషి చేయాలి అనే విషయాన్ని తెలియ పరుస్తున్నటువంటి గోడ పత్రికను విడుదల చేయడం జరిగినది, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న కాలానుగుణంగా వాతావరణం లో మార్పులు, పర్యావరణపరంగా ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, గాలి వేగం, వర్షపాతం, అంతర్జాలం, తరంగాలు, ఒక భాగం అయితే వినియోగదారులు వినియోగించే వస్తువులు, సరుకులు వాహనాలు ఇంధనమ, విద్యుత్తు, అనేక రకాల పరికరాలు, ఇలా అనేక రకాలైనటువంటి వస్తువు సేవలలో మెట్రాలజీ భూమిక ప్రధానమైనది అందుకు కొలతలు అనేవి అందరికీ అన్నివేళలా అవసరం, అనే విషయాన్నిఅధ్యక్షు క్యాట్కో కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య, అధ్యక్షులు వేముల గౌరీ శంకర్ రావు, వెంకటేశ్వర్లు కార్యదర్శి క్యాట్కో సంయుక్త కార్యదర్శి కే విశ్వధర్ రాజు, మహిళా కార్యదర్శి శిల్పారెడ్డి,శివ పార్వతి, సమావేశమై రాష్ట్రంలో తూనికల కొలతల విషయంలో వినియోగదారులు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలపై చర్చించుకోవడం జరిగినది.

# పడవ బోల్తా పడి మత్స్యకారుడు గల్లంతు




పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) మే 20 ఇద్దరు మత్స్యకారులు సురక్షితం గాలింప చర్యలు చేపట్టిన అధికారులు యు.కొత్తపల్లి వేటకు వెళ్లిన మత్స్యకార యువకులు బోటు బోల్తా కొట్టడంతో ఒకరు గల్లంతవ్వగా మరో ఇద్దరు సురక్షితంగా చేరుకున్న సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సముద్ర తీరంలో వేట నిషేధం ఆంక్షలు ఉన్నప్పటికీ ఉప్పాడ నాయకర్ కాలనీకి చెందిన ముగ్గురు మత్స్యకార యువకులు మెరుగు శ్యామ్ (19), వంక ఇసాక్ (35), రామిశెట్టి వీరబాబు (35) సోమవారం అర్ధరాత్రి బోటుపై వేటకి వెళ్ళగా సముద్రపు అలలు తీవ్రంగా ఉండడంతో హొప్ ఐలాండ్ సమీపము వద్ద బోటు బోల్తా కొట్టి సముద్రంలో యువకులు పడిపోవడంతో ఇద్దరు మత్స్యకారులు ఈదుకుంటూ హొప్ ఐలాండ్ చేరుకోగా మరో మత్స్యకార యువకుడు మెరుగు శ్యామ్ (19)కి ఈత రాకపోవడంతో గల్లంతయ్యాడు సమాచారం తెలుసుకున్న అధికారులు గల్లంతయిన శ్యామ్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు

# నిద్రపోరా సామి!! నా ముద్దు మురిపాల సామి!!!.

**- ఇది ఎక్కడో కాదండి. సాక్షాత్తు మన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో.**
**- నిద్దుర అంటూ రావాలి కానీ ఇక్కడ అక్కడ అనే బేధం ఉండదు.**
**- ఇంటికన్నా తన ఆఫీసు పదిలం అనుకున్నారో ఏమో.**
**- జిల్లా కలెక్టరేట్లోని సగం మంది ఉద్యోగులు వరంగల్ నుండి ఖమ్మం పరిసరాల ప్రాంతాల నుండి రైళ్లలో రావటం వల్ల శ్రమ ఎక్కువై మధ్యాహ్నం తమ ఆఫీసులోనే కునుకు తీస్తున్న ఉద్యోగులు.**
**- ట్రైన్లు లేట్ అయితే సుమారు 10:30 కి తమ తమ ఆఫీసులకు రావలసిన ఉద్యోగులు 12 గంటలకు వస్తున్న సందర్భాలు ఉన్నాయి.**
**- మళ్లీ సాయంత్రం నాలుగు కాక ముందే జంప్, ఎందుకంటే ఆ టైంలో కృష్ణ ఎక్స్ప్రెస్, గోల్కొండ ఎక్స్ప్రెస్ లు ఉంటాయి కాబట్టి.**
**- ఇక వీరు ప్రజల పనులు చేయడం పక్కన పెట్టి, ఈ కొద్ది సమయంలో నిద్రకు వినియోగిస్తారు.**
**- జిల్లా కలెక్టర్ సాబ్ జర ఇదర్ నజర్ కరో సాబ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20,( నిజం చెప్తాం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్లో ప్రజల సమస్యలకు సంబంధించిన దస్త్రాలు చూసి పరిష్కరించవలసిన ఉద్యోగ



సోదరులు చక్కటి రిలాక్స్ గా మధ్యాహ్నపు మిత్రులను ఎంత చక్కగా అనుభవిస్తున్నారు ఈ చిత్రంలో చూడవచ్చు. జిల్లా కలెక్టరేట్లోని ఇలా వ్యవసాయ మార్కెట్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జయపాల్, క్రీడా కార్యాలయపు జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు లు చక్కగా కునుకు తీస్తున్నారు. చిత్రంలో చూడండి ఒక ఉద్యోగ సహోదరుడు చక్కగా రిలాక్స్ అవుతూ కూర్చొని వెనకకు చేసి సెల్ ఫోను ఎవరైనా తీసుకుపోతారేమో టేబుల్ పైన పెడితే అనుకుని తన గుండెల మీద పెట్టుకుని నిద్రిస్తున్న వైనం చూస్తే ఆహా ఇది కదా ఆనందకరమైన నిద్ర అనిపిస్తుంది. జిల్లా పాత్రికేయులు ఎన్ని వార్తలు రా సిన ఉద్యోగస్తులు అప్ అండ్ డౌన్ చేయడం మానడం లేదు. చివరకు ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన వారి పయనం వారి దే. జిల్లా కలెక్టరేట్లో సుమారు 50 మందికి పైగా వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన ఉద్యోగస్తులు అప్ అండ్ డౌన్ చేస్తున్నది నిజం కాదా?. ఈ అప్ అండ్ డౌన్ లలో ట్రైన్లు లేటుగా వస్తే మీరువచ్చేదేపుడు ప్రజల సమస్యలను పరిష్కరించేదెప్పుడు. ఇలా నిద్రకు ఉపక్రమించే వీర ఉద్యోగ సహోదరులను జిల్లా బాస్ ఏం చేస్తాడో వేచి చూద్దాం.

# మానుకోటలో భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు





**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.**
**- బాధితులు భరోసా సెంటర్ కు వచ్చినప్పటినుండి అన్ని సహాయాలు అందిస్తున్నాం.**
**- అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం కూడా అందించడం జరుగుతుంది.**
**- నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30 వేల రూపాయలు ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20,( నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. మే 20,( నిజం చెప్తాం న్యూస్).భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా భరోసా సెంటర్ లో, మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పి మాట్లాడుతూ, బాధితులు భరోసా సెంటర్ కి వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు మరియు అత్యవసర పరిస్థితులలో ఆర్థిక సహాయం ని అందించడం జరుగుతుందని తెలిపారు. మూడవ వార్షికోత్సవం సందర్భముగా, భరోసా తరుపున నలుగురు బాధితులకు తక్షణ సహాయం కింద 30,000 రూపాయలు ఎస్పీ చేతుల మీదుగా అందించడం జరిగింది.మూడు సంవత్సరాల నుండి భరోసా సెంటర్, బాధితులకు అందించిన సేవలను ఉద్దేశించి భరోసా ఎస్పైని భరోసా స్టాఫ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు , ఎస్ బి సి ఐ చంద్రమౌళి ,టౌన్ సీఐ దేవేందర్ , రూరల్ సీఐ సర్వయ్య , రూరల్ ఎస్సై దీపికా ,భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ ,షీ టీం ఎస్సై సునంద డి డబ్ల్యు ఓ ధనమ్మ , సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ నాగవాణి , భరోసా సిబ్బంది జ్యోష్ణ,సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, రేణుక, మౌనిక, సఖి , షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లే భక్తులు అన్న ప్రసాదాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

జయశంకర్ భూపాలపల్లి, కాళేశ్వరం (నిజం చెపుతాం) మే 20: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులు తప్పకుండా కమలాపురం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రసాదాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గత ఆరు రోజుల నుండి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ప్రసాదాలను ఈరోజు మంగళవారం మధ్యాహ్నం భక్తులకు ఎమ్మెల్యే వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్ మరియు దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన అభినందనీయమన్నారు. గత ఆరు రోజుల నుండి ఉచిత అన్న ప్రసాదాలను ప్రతిరోజు సుమారు రెండు వేల మందికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత అన్న ప్రసాదాలను




26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం అక్కడున్న అధికారులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

# చక్కృతండాలో ఘనంగా దుర్గమ్మ ఉత్సవాలు

**- అమ్మవారికి పట్టువస్త్రాలు, ముక్కుపుడక, నేత్రాలు సమర్పించిన**
**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి దంపతులు**

గూడూరు ప్రతినిధి మే 20 నిజం చెబుతాం గూడూరు మండలం చక్కృతండా గ్రామంలో దుర్గమ్మ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా ఆలయంలో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. దీపారాధన, ప్రత్యేక హోమం నిర్వహించారు. అలాగే ముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం కనులపండువగా కొనసాగింది. సోమవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి



దంపతులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పుట్ట వస్త్రాలు, ముక్కుపుడక, ప్రత్యేకంగా తయారు చేయించిన కండ్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు,మాజీ సర్పంచ్ బానోతు శంకర్, మాజీ ఉప సర్పంచ్ లింబా కాంగ్రెస్ నాయకుడు బానోతు రాజు పాల్గొన్నారు.

# ధాన్యంకొనుగోలులో వేగం పెంచాలి: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలుపై సమీక్ష.**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 20(నిజం న్యూస్)రైతులు నష్ట పోకుండా ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు నర్సంపేట రైతు వేదికలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలసి అధికారులు, రైస్ మిల్లర్లతో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రబి కాలంలో నియోజకవర్గంలో ని 6 మండలాల్లో అధిక వరి దిగుబడి వచ్చిందని, ఇప్పటివరకు 40 శాతం ధాన్యం కొనుగోలు చేసారని అన్నారు. క్షేత్ర స్థాయిలో మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి అధికారులు ధాన్యం నిలువ వివరాలు సేకరించి ,దాని ప్రకారం ప్రణాళికాబద్ధంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకొని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అన్నారు. రైస్ మిల్లర్లకు సామర్థ్యాన్ని బట్టి వెంటనే కేటాయింపులు చేయాలని అధికారులను ఆదేశించారు.కొంత మంది మిల్లర్లు కావాలని తరుగు పేరుతో రైతులను ఇబ్బం దులు పెడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ట్రక్ షీట్ ప్రకారమే తీసుకోవాలని కోతలు విధిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. 1638 రకం ధాన్యం ను గ్రేడ్ ఏ క్రింద పరిగణించి వాటిని తిరస్కరించకుండ తీసుకోవాలని అన్నారు. ఎక్కువ నూకలు వస్తున్నాయని బోయిల్డ్ రైస్ క్రింద తీసుకోనుటకు అనుమతించాలని మిల్లర్లు ఎమ్మెల్యే కు తెలుపగా, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన ప్రతీ గింజ ను ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా ఉందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో 1.07 మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 31.54 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. , ఇంకను 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓపిఎం ఎస్ నమోదు వెంటనే చేయాలని,తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని అన్నారుకొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని తెలిపారు.అవసరమగు లారీలు సమకూర్చాలని జిల్లా రవాణా అధికారిను కలెక్టర్ ఆదేశించారు.హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమీక్ష లో ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఆర్డీఓ ఉమారాణి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లుడిని చంపిన కేసులో నిందితుల అరెస్ట్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20, (నిజం చెప్తా%శీ% న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గంలోనికే సముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోతు వీరన్న కూతురు మౌనికను బల్లార్షా ప్రాంతానికి చెందిన బాల అను వ్యక్తితో పెళ్లి చేశాడు. తన భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నద నే విషయంలో ఇద్దరి మధ్యన తరచూ తగాదాలు జరిగేవి. ఈ విషయంలో లకావత్ బాల తన అన్నతో కలిసి ధర్మారం తండా కి వెళ్లి అక్రమ సంబంధం విషయంలో గొడవ పడటం జరిగింది. బాలను చంపా లన్న ఉద్దేశంతో మృతుడి కళ్ళలో కారం చల్లి చేతులతో కొట్టి మామ బానోతు వీరన్న కత్తితో బాల ఛాతి ఎడమవైపున పొడవ గా రక్తమైన గాయాలతో ఉన్న బాలను అంబులెన్స్ లో మహబూబాబాద్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల సమయంలో చనిపోయాడు. అని రూరల్ పోలీసులు తెలిపారు. నిందితుల వివరాలు ఏ1.బానోత్ వీరన్న సన్నాఫ్ మున్య (లేట్), 55 స%శీ%.రాలు, లంబాడ, వ్యవసాయం ఏ 2. లకవాత్ ఏ బానోత్ మౌనిక , డబ్ల్యూ/ఓ బాల , 24 సం, గృహిణిఏ 3 బానోత్ కైల వైఫ్ ఆఫ్ వీరన్న , 45 సం, కూలి మృతుడు:లకావత్ బాలా , తండ్రి రాములు , 30 సంవత్సరాలు , లంబాడ, డ్రైవర్ ,నివాసం: ప్రస్తుతం హైదరాబాద్ ఎన్/ఓ భల్లార్ష, మహారాష్ట్ర.కేసముద్రం మండలం ధర్మారం తండాకు చెందిన బానోత్ వీరన్న తన కూతురు మౌనికకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం బల్లార్ష ప్రాంతానికి చెందిన లకావత్ బాల అను వ్యక్తితో పెళ్లి చేసినాడు, వారికి ఇద్దరు కుమారులు. గత 5 సం,,ల నుండి భార్యాభర్తలు ఇద్దరు హైదరాబాదులో పని చేసుకుంటూ నివసిస్తూన్నారు. ఈ క్రమంలో మృతుని భార్య మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవలు జరిగే క్రమంలో మృతుని భార్య మౌనిక ధర్మారం



తండాలోని తన తల్లిదండ్రుల ఇంటికి రాగా, ఇట్టి విషయంలో తేదీ:17/5/2025 రోజున సాయంత్రం మృతుడు అగు లకావత్ బాల మరియు తన అన్న లకావత్ బావుసింగ్ లు ఇద్దరు ధర్మారం తండాకు వెళ్లి బాల తన భార్య అక్రమ సంబంధం విషయంలో గొడవ పడుచుండగా ఇంతలో తన భార్య మరియు అత్తమామలు అందరూ గొడవపడి మృతుడిని చంపాలనే ఉద్దేశంతో మృతుడి కళ్ళల్లో కారం చల్లి, చేతులతో కొట్టి, మామ బానోత్ వీరన్న కత్తితో మృతిని ఛాతి ఎడమవైపున పొడవగా రక్త గాయాలతో ఉన్న మృతుడిని అంబులెన్స్ లో మహాబుబాబ్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ అదే రాత్రి 10 గంటల సమయంలో చనిపోయినాడు .ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన విషయంలో ప్రతిబ కనపరచిన మహబూబాబాద్ రూరల్ సర్కిల్ సి ఐ, పి.సర్వయ్య ని, కేసముద్రం ఎస్సై జి.మురలీధర్ , పి.ఎస్.ఐ కె.రవికిరణ్ మరియు సిబ్బంది ఐలయ్య, రాజు, వెంకన్న, రాజేందర్ లను ఎస్పి అభినందించారు.

# జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.
మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20,( నిజం చెపుతాం న్యూస్).
మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు,
ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు,
ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు,
సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు, స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను



చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,
%వా%ఆసుపత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాల న్నారు,ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు , సానిటేషన్ నిర్వహణ తదితరాంశాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు,కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ...

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 20,( నిజం చెప్తాం న్యూస్).ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ద్వితీయ మహాసభల కరపత్రాన్ని, పోస్టర్ లను మహబూబాబాద్ లో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిసిడిఓ విజయకుమారి, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ లు ఆవిష్కరించారు.ట్రైబల్ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈనెల 30వ తేదీన వరంగల్ లోని హరితకాకతీయలో టిడబ్ల్యూజేఏ రాష్ట్ర ద్వితీయ మహాసభలు జరగనున్నాయి.టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు తేజవత్ రవినాయక్ ఆద్వర్యంలో జరిగిన ఈ..ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బానోతు లక్ష్మణ్, జిల్లా ప్రచారసహాయకార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, శ్రీకుమార్, గుగులోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**



గూడూరు ప్రతినిధి మే 20 నిజం చెబుతాం గూడూరు మండలంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ జన్మదినం సందర్భంగా మండల పార్టీ ఆహ్వానం మేరకు మండల కేంద్రానికి వచ్చేసిన మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కి ఘన స్వాగతం పలికి ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలవేసిన అనంతరం వారి కోసం ఏర్పాటు చేసిన స్టేజి పైన జన్మదిన కేక్ కట్ చేసి దాదాపు ఒక వెయ్యి మందికి అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి మహమ్మద్ ఖాసిం మండల ప్రెసిడెంట్ వేం వెంకట కృష్ణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, నర్సింహ నాయకు, కటార్సింగ్, అరె వీరన్న, చిదురు వెంకన్న,దామరవంచ ఎంపీటీసీ స్వాతిరవి నాయక్, వెంకట్ రెడ్డి, ఊట్ల మాజి సర్పంచ్ సపవాట్ రాజు,కోడి రవి,కో ఆప్షన్ రహీం పాషా, భూక్యా సురేష్, స్టాలిన్ , భూక్య చందర్ బాషిపాక నవీన్ కుమార్, బోడ ఎల్లయ్య,మరియు యూత్ నాయకులు మండల పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# లక్ష్మీపురం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

గూడూరు ప్రతినిధి, మే 20 నిజం చెబుతాం గూడూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ సహకారంతో ఐదు లక్షల సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ నవీన్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామానికి అభివృద్ధి కొరకు అనేక రకాలుగా తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ మా గ్రామ ప్రజలు రుణపడి ఉంటారనివారు అన్నారు ఈ కార్యక్రమంలో గుగులోత్ వాల్య భూక్య తౌర్య లావుడియా తేజ్య బానోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వం కల్పించిన బెస్ట్ అవైలబుల్ పథకంను వినియోగించుకోవాలి.

**జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మాడిశెట్టి. నరసింహస్వామి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే.20, (నిజం చెపుతాం న్యూస్). 2025-26 విద్యా సంవత్సరానికిగాను బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్ , నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి మహబూబాబాద్ జిల్లాలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఎం.నరసింహస్వామి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి విద్యార్థులు (నాన్- రెసిడెన్షియల్) పథకం క్రింద 5వ తరగతి విద్యార్థులు ( రెసిడెన్షియల్) పథకం ద్వారా డ్రా పద్ధతి ప్రకారం కలెక్టర్ అద్వర్యంలో ఎంపిక చేయబడునని, ఇందుకు గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని 5వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ. 42,000/- చొప్పున చెల్లించబడునన్నారు. బెస్ట్ అనేలబుల్ స్కూల్స్ (నాన్- రెసిడెన్షియల్) పథకం లో భాగంగా 1వ తరగతి విద్యార్థులకు ట్యూషన్, తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ. 28,000/- చొప్పున చెల్లించబడునన్నారు. దరఖాస్తు ఫారముల కొరకు షెడ్యుల్డ్ కులముల



అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయం రెండవ అంతస్తు (రూమ్. నెం. 17) నందు 20/05/2025 నుండి ప్రతి పని దినములలో ఉదయం: 10.30 నుండి సాయంత్రం: 5.00 గంటల వరకు దరఖాస్తు ఫారములు ఇవ్వబడును %శ్రీ% పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తేది: 26/05/2025 వరకు మాత్రమే ఈ కార్యాలయం నందు మహబూబాబాద్ జిల్లలోని ప్రయివేట్ ఆంగ్ల మాధ్యమ స్వీకరించబడునని ఇట్టి అవకాశమును పాఠశాలలు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్బంగా నరసింహస్వామి పేర్కొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ మే 20 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తా న్యూస్)జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేక్ కట్టింగ్ మరియు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్దమాముల విజయ్ కుమార్ మాట్లాడుతూ ముందుగా ఎన్టీఆర్ అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజలు %డ% అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం చాల సంతోషంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా ఈసారి పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది. భవిష్యత్ లో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నం చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికీ సహకరించిన ప్రతిఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేష్,శేఖర్ చారి, వీరన్న,శ్యామ్, రాజు ,పవన్ రమేష్, నరేష్ , లక్ష్మణ్, గోపి, అశోక్ ,



గణేష్,కార్తిక్, ప్రశాంత్ ,అనిల్, గోపికృష్ణ మాదాసు రాజు ,మురళి, అనిల్ ,సందీప్ సంతోష్, ప్రవీణ్, సురేష్, బాలకృష్ణ, హరీష్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరికొద్ది సేపట్లో రిసెప్షన్..... కరెంట్ షాక్ తో పెళ్ళికొడుకు మృతి....



బయ్యారం:మే. 20.(నిజం చెవ్పుతాం)బయ్యారం మండలం,కోడివ్పుంజుల తండాలో మరికొద్ది సేపట్లో రిసెప్షన్ అనగా పెళ్ళికొడుకు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. పూర్తి వివరాల్లో కెళ్తే బయ్యారం మండలం కోడిపుంజుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలు చిన్న కుమారుడు ఇస్లావత్ నరేష్ వివాహం నిన్న విజయవాడలో ఘనంగా జరిగింది. ఈరోజు కోడిపుంజుల తండాలో వరుడు ఇంట్లో మరికొద్ది సేపట్లో రిసెప్షన్ ఉండగా దానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకునే సమయంలో నీళ్ళ కొరకు విద్యుత్ మోటరు పంపు ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురైన పెళ్ళికొడుకు అక్కడికక్కడే మృతి చెందాడు. పెళ్ళికొడుకు మృతి చెందడంతో అతని తల్లి, తండ్రి బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పెళ్లి కొడుకు మరణ



వార్త తెలుసుకున్న ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య గారు తీవ్ర దిగ్ర్భాంతులకు గురై ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తాడబోయిన ప్రభాకర్, కందుకూరి ప్రదీప్ అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యుల పరామర్శించారు. అనంతరం సంఘటన స్థలానికి పోలీస్ అధికారులు చేరుకొని సంఘటన పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు....

# మానుకోట మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ధర్నా...

**- వేతనాలు వారంలోపు ఇవ్వకపోతే పనులు నిలిపివేస్తాం.**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 20, (నిజం చెప్తాను%శీ% న్యూస్). మహబూబాబాద్ మున్సిపల్ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఎం. శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ, మున్సిపాలిటీలో పనిచేసే దళిత బడుగు బలహీన వర్గాల కార్మికులకు నాలుగు నెలల నుండి వేతనాలు రాకపోతే ఏ విధంగా కుటుంబాలను వెల్లదీస్తారని ప్రశ్నించారు. అధికారులు నిర్లక్ష్యం వెంటనే వీడి తక్షణం జనవరి నుండి రావలసిన వేతనాలను రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు నాలుగు నెలల నుండి వేతనాలు రాకపోతే పనులు ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు




కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రతినెలా అయిదో తారీకు లోపు వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. మానుకోట మున్సిపల్ కార్మికుల వేతనాలు ఈ నెల 26 వరకు ఇవ్వనిచో 27 నుండి పనులు నిలుపుదల చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పట్టణ కన్వీనర్ కుమ్మరిగుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, కాంపెల్లి శ్రీనివాస్, ఎర్ర శ్రీను, విజయ్, పుష్పరాజ్, చిరంజీవి, ఆవుల వీరన్న, సుజాత, లక్ష్మి, గడ్డం ఎల్లయ్య, వెంకన్న, అమృత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ఫిర్యాదును పరిష్కరించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం)మదనపూర్ మండలం, ద్వారక నగర్ గ్రామంలో దాదాపు సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్న ధరణి పెండింగ్ కేసును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్వయంగా మోకా మీదికి వెళ్ళి రెవెన్యు అధికారులు, గ్రామస్తులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. కొత్తకాపు రామయ్య తండ్రి పేరు చిన్నయ్య భూమిని గతంలో ఉన్న రెవెన్యూ అధికారి నోషనల్ ఖాతాగా మార్చడంతో సదరు భూ యజమాని ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు. అట్టి భూమిని రెవెన్యూ అధికారులతో సర్వే చేయించిన అనంతరం కొత్తకాపు రామయ్యకు చెందిన 25 గుంటల భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పట్టా భూమి గా మార్చుతూ పంచనాన చేయించారు. ఇక నుండి వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతును సూచించారు. భూ సమస్య పరిష్కరించినందుకు రైతు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. తహసిల్దార్ అబ్రహం లింకన్, గిర్దావర్ రాజేశ్వరి, సర్వేయర్ సుచరిత గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పెద్దమందడి మండల అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడి ఎన్నిక

**- ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉంటా.**
**- ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా.**
**- నక్క కృష్ణ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక మండల అధ్యక్షుడు**

పెద్దమందడి మండల్ రిపోర్టర్ మే 20 (నిజం చెపుతాం) పెద్దమందడి మండల కేంద్రంలో, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్, ఆధ్వరంలో మండల అధ్యక్షుడి గా, అల్వాల గ్రామానికి చెందిన, నక్క కృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అవినీతి అంతం కావాలి. మట్టి, ఇసుక, మాఫియా, అంతం కావాలి. ప్రజా సమస్యలపైనే దృష్టి పెట్టాలి. అధికారులకు ప్రజా-ప్రతినిధులకు పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక. మండల కమిటీ వేసిన, అనంతరం సతీష్ యాదవ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ... అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాల్లో భాగంగా మండల కమిటీలు వేస్తూ, ఈరోజు పెద్దమందడి మండలంలో, కృష్ణ యాదవ్ ను అధ్యక్షునడి గా ప్రకటించి, ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శిగా చెన్నకేశవులను, ఉపాధ్యక్షులుగా శ్రీశైలం ను, నియమించామని, రాబోవు రోజుల్లో పెద్దమందడి మండలంలో ప్రజల తరపున ఈ కమిటీ పోరాడుతుందని ప్రజా సమస్యలపై వినూత్నంగా పోరాడుతుందని, గ్రామ కమిటీలు కూడా మండల కమిటీ వేస్తుందని. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తుందని ఈనెల 24న జరిగే మాజీ ఎమ్మెల్యే జయ రాములు గారి వర్ధంతిని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు కుల సంఘాలు విధిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. నక్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ... నాపై



నమ్మకం ఉంచి, నన్ను పెద్దమందడి మండల ఐక్యవేదిక అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరి సహకారంతో, పెద్దమందడి మండల పరిధిలోని ఉన్నటువంటి ప్రజల సమస్యల పట్ల, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి- ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, అదేవిధంగా ప్రజా సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు, జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. వారోత్సవాల్లో భాగంగా అన్ని మండల కమిటీలు జూన్ 1 లోగా పూర్తి చేసుకుంటామని ఆ తర్వాతనే ప్రజా సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు: సతీష్ యాదవ్, తో పాటు పెద్దమందడి మండల నూతన అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, శ్రీశైలం, వెంకటేశ్వర్లు గౌనికాడి యాదయ్య, పుల్లన్న యాదవ్, బొడ్డుపల్లి సతీష్, సంద రామస్వామి, కురుమూర్తి, శివకుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం లాంటిది ముఖ్య మంత్రి సహాయనిధి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...

వెల్దండ( నిజం చెపుతాం) మే 20:వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన నెంట చరణ్ అనారోగ్య కారణంగా అత్యవసరంగా హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కేశమళ్ళ కృష్ణ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహా యనిధి ద్వారా 34 వేల రూ పాయల చెక్కును మంగళవారం నెంట చరణ్ తండ్రి కృష్ణయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ నాయక్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాలపై స్వారీకే రాష్ట్రపతి లేఖ

రాజ్యాంగపరమైన అనిశ్చిత పరిస్థితికి కారణమవుతున్న ఒక సుదీర్ఘ సమస్యపై అత్యున్నత న్యాయస్థానం స్పష్టమైన నిర్దేశం చేస్తే దాని అమలుకు చర్యలు తీసుకోవడం జరగాలి. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. గవర్నర్ల పాత్రపై సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు బదులు అలా తీర్పునిచ్చే అధికారం ఉందా లేదా తేల్చమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వారా శరవేగంగా 14 ప్రశ్నలు సంధింపజేసింది. పేరుకు రాష్ట్రపతి రాసిందైనా ఈ వ్యవహారం మొత్తం కేంద్రం కనుసన్నల్లోనే జరిగింది. రాజ్యాంగపరంగా కూడా భారత రాష్ట్రపతి అలంకార ప్రాయమైన అధినేత మాత్రమే. ఏప్రిల్ 8వ తేదీన గవర్నర్ల విషయమై సుప్రీంకోర్టు తీర్పు రాగా ఆ మరుసటి రోజునే కేంద్రం దానికి ఎలా విరుగుడు చేయాలనే మంతనాలు ప్రారంభించింది. అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇంకా న్యాయశాఖ ప్రతినిధులతో విస్తారంగా చర్చలు సాగించారు. చివరకు మే ఏడవ తేదీ నాటికి రాష్ట్రపతి సుప్రీంకోర్టుకు సమర్పించే ప్రశ్నావళి ప్రస్తావనను ఖరారు చేశారు. మొదట ఈ తీర్పుపై సమీక్ష కోరాలా లేక మరింత విస్తృత ధర్మాసనం కోరాలా అని తర్జనభర్జనలు జరిపారు. రాజ్యాంగం 143(1) అధికరణం కింద రాష్ట్రపతి పేరిట సలహా కోరడమే ఉపయోగకరమని నిర్ణయానికి వచ్చారు. ఎందుకంటే రాష్ట్రపతి కోరిన అంశాన్ని పరిశీలించడానికి ఐదుగురు సభ్యుల ధర్మాసనాన్ని ఏర్పాటు చేయటం పరిపాటి అయితే అసలు ఈ అంశంపై అభిప్రాయం చెప్పాలా వద్దా అని కూడా సుప్రీంకోర్టు తన నిర్ణయానికి తాను రావచ్చు. ఉదాహరణకు బాబ్రీ మసీదు/రామ జన్మభూమి వివాదంలో విధ్వంసం తర్వాత పి.వి.నరసింహారావు ప్రభుత్వం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరింది. అయితే ఈ విషయంలో తాము అభిప్రాయం చెప్పగలిగింది లేదని, రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ధారించింది.

గత ఉదాహరణలు

1960లో సి జాబితాలోని రాష్ట్రాల ప్రతిపత్తిపై సూచనలు కోరింది కేంద్రం. పాకిస్తాన్‌తో ప్రాదేశిక భూభాగంపై ఒప్పందం చేసుకోవచ్చునన్న విషయం 1951లో సుప్రీంకోర్టు అభిప్రాయం కోరింది. 1978లో ఎమర్జెన్సీ తర్వాత ఆ అత్యాచార కేసుల విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయవచ్చునా అన్న అంశంపై అభిప్రాయం కోరింది, వీటిపై చెప్పడం లేదా ఒకటి రెండుసార్లు నిరాకరించటం జరిగింది. రాజ్యాంగం 142 అధికరణం ప్రకారం సుప్రీంకోర్టు మాత్రమే అందులోని నిబంధనల అమలుకు చెల్లుబాటుపై తుది మాట చెప్పవలసి ఉంటుంది. రాజ్యాంగ మౌలిక స్వభావం అన్న తీర్పు తర్వాత ఇది మరింత బలపడింది. అదే సమయంలో 143(1) అధికరణం రాష్ట్రపతికి సుప్రీంకోర్టు అభిప్రాయం కోరే అధికారం ఇస్తుంది. కాకపోతే ప్రస్తుతం ద్రౌపది ముర్ము పంపిన ప్రస్తావన కేవలం రాజ్యాంగ నిబంధనల అనువర్తింపుకే కాక రాజకీయ సంఘర్షణకు కూడా రాజ్యాంగ ప్రతిష్టంభనకు కూడా దారితీసే ప్రమాదం ఉంది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన పది బిల్లులను అంతులేని జాప్యంతో అట్టి పెట్టుకోవడం సుప్రీంకోర్టు విచారించింది. తమ ముందుకు వచ్చిన బిల్లులపై మూడు మాసాలలోగా ఆమోదం లేదా నిరాకరణ చేయవలసి ఉంటుందని తేల్చి చెప్పింది. ఒకవేళ రాష్ట్రపతి పరిశీలనకు పంపేట్లయితే అప్పుడు కూడా మూడు మాసాల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించింది. దాంతో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు ఎలా ఆదేశాలిస్తుందని దీనిపై చాలామంది అభ్యంతరాలు లేవనెత్తారు. ఇప్పుడు రాష్ట్రపతి పంపిన 143(1) ప్రస్తావన కూడా అలాంటి ప్రశ్నలే ముందుకు తెచ్చింది. రాజ్యాంగం 200, అధికరణం గవర్నర్ పరిధిని చెప్తుంది. 21వ అధికరణం శాసనసభ ఆమోదించిన బిల్లుల అంగీకారం ముద్ర గురించి చెప్తుంది. ఇందుకు సంబంధించి మరి ఏ విధమైన నిర్దేశాలు లేనప్పుడు మూడు మాసాలలోనే పూర్తి చేయాలని సుప్రీంకోర్టు ఎలా చెప్తుందనేది ప్రశ్నల సారాంశం.

పెత్తనానికి పగ్గాలు

వాస్తవానికి చాలా మంది వాదిస్తున్నట్టు ఇక్కడ సుప్రీంకోర్టు రాష్ట్రపతి లేదా గవర్నర్‌లను ఏం చేయాలో ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో ఆదేశించలేదు. తమకు నచ్చిన నిర్ణయం తీసుకోవడానికి మూడు మాసాల వ్యవధి ఉండాలని మాత్రమే చెబుతున్నది. ఈ విధంగా చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని నొక్కి వక్కాణించేదే కానీ అందుకు భిన్నంగా చెప్పింది కాదు. ఈ గడువు కూడా గతంలో ఇందిరా గాంధీ హయాంలో సర్కారియా కమిషన్, వాజ్‌పేయి హయాంలో పూంచ్ కమిషన్ లకు ఆధ్వర్యం వహించిన మాజీ న్యాయమూర్తులు చెప్పిందే. ఇంతకంటే సూటిగా గతంలో రెండు మూడు సందర్భాల్లో ఉన్న అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రపతి విధివిధానాలపై నిర్దేశాలు ఇచ్చాయి. 1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో రాష్ట్ర ప్రభుత్వాల రద్దు, రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించి అప్పటివరకు జరిగిన ఏకపక్ష పోకడలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. మరణశిక్ష పడిన ఖైదీల క్షమాభిక్ష దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవడానికి కూడా నిర్ణీత గడువును సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఆ తీర్పు తర్వాత అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ శరవేగంగా నిర్ణయాలు తీసుకోవటం మనం చూశాం. అప్పుడెప్పుడూ లేని అభ్యంతరం ఇప్పుడే ఎందుకు వచ్చినట్టు! ఈ ప్రస్తావన పంపడానికి ముందే ఉపరాష్ట్రపతి జగదీప్ కోర్టుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రపతిని తక్కువ చేయటంలా చిత్రించారు. ఆయన మాటలు కేంద్రం వైఖరికి ప్రతిధ్వనులేనని ఇప్పుడు స్పష్టం అవుతున్నది. మోడీ హయాంలో అనేక రాష్ట్రాలలో నియమితులైన గవర్నర్లు అత్యుత్సాహంతో ప్రత్యక్ష రాజకీయ పాత్ర పోషిస్తూ అపర సైంధవుల్లా బిజెపి యేతర ప్రభుత్వాలను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కేరళలో ఆరిఫ్ మహ్మద్ ఖాన్, తమిళనాడులో ఆర్.ఎన్.రవి, తెలంగాణలో లోగడ తమిళి సై, బెంగాల్‌లో ఇదే జగదీప్ ధంకర్, త్రిపురలో తథాగత రారు వంటి గవర్నర్లు కేంద్రం ఏజంట్లుగా వ్యవహరించారు. అన్నిచోట్లా లెక్కలేనన్ని బిల్లులు కదలిక లేకుండా పడి ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలోనూ గవర్నర్ల దుర్వినియోగం, ప్రభుత్వాల రద్దు జరిగినప్పటికీ మోడీ పాలనలో ఒక విధంగా అది పరాకాష్టకు చేరింది. ఎడతెగని ఈ సంఘర్షణకు సుప్రీంకోర్టు నిర్దేశం స్వస్తి పలుకుతుందని అందరూ ఆశించారు కానీ రాష్ట్రపతి పదవిని ఉపయోగించుకుని కేంద్రం అందుకు చక్రం అడ్డువేస్తున్నది. ఈ విధంగా తన నిరంకుశ ఏకపక్ష పెత్తనాన్ని సాగించుకోవడమే బిజెపి ఉద్దేశంగా స్పష్టమవుతుంది. సమాఖ్యతత్వం భారత రాజ్యాంగం మౌలిక లక్షణాల్లో ఒకటైనప్పుడు ప్రజలు ఎనుకున్న ప్రభుత్వాలను శాసనసభల నిర్ణయాలను గౌరవించటం రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యం అందుకు పూర్తి భిన్నంగా కేంద్రీకత పద్ధతిలో ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ,

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**– ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి జి.రవి నాయక్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం)మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన ఇరిగేషన్, రెవెన్యూ, సర్వే ల్యాండ్ అధికారులతో ఇరిగేషన్ భూసేకరణ అంశము పై సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాకాలం వచ్చేస్తే రైతులు పంటలు వేసుకుంటారని అప్పుడు సర్వే చేయడం ఇబ్బందిగా ఉంటుందన్నారు. అందువల్ల వారం పదిహేను రోజుల్లో మిగిలిపోయిన భూసేకరణకు సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వే చేసేందుకు సర్వే ల్యాండ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో వెళ్లి పూర్తి చేయాలని ఆదేశించారు.గోపాలపేట, బుద్ధారం,ఘనపూర్, రేవల్లి తదితర మండలాల్లో చేయాల్సిన భూసేకరణ పై కూలంకషంగా చర్చించారు. రైతులను ఒప్పించి సర్వే పూర్తిచేయాలని



సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణ సకాలంలో పూర్తి చేసి ఆయకట్టు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. 15 రోజుల్లో సర్వే చేయించి అవార్డు స్టేజి కి తీసుకురావాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఇరిగేషన్ ఎస్. ఈ ఇరిగేషన్ సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, డి.ఈ లు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# రైతులకు సేంద్రీయ వ్యవసాయం అవగాహన కల్పించాలి..





**– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం)మంగళవారం మిరాస్పల్లి వద్ద ఉన్న కొండా రెడ్డి సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.

వ్యవసాయ క్షేత్రంలో ఎలాంటి రసాయన ఎరువులు, పిచికారీలు వాడకుండా 20 ఎకరాల్లో రైతు సాగు చేస్తున్న వంగడాలను పరిశీలించారు.ఎలాంటి ఎరువులు వాడుతారు, ఎరువులు ఏ విధంగా తయారు చేస్తున్నారు, ఏ రకమైన వ్యవసాయం చేస్తున్నారు, లాభం ఎలా గడిస్తున్నారు అనే అనేక అంశాలను కలెక్టర్ రైతు కొండా రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ రంగంలో ఇంత సాంకేతికత, నైపుణ్యం ఎక్కడి నుండి పొందారు అని రైతును ప్రశ్నించారు. ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సాగు చేస్తున్న మామిడి, బత్తాయి, జామ, బొప్పాయి, ఇతర అంతర్గత పంటలను పరిశీలించారు.వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జిల్లాలోని ఇతర పెద్ద రైతులను చూపించి సేంద్రీయ వ్యవసాయం పై అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా పామాయిల్ సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి, రైతు కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

# అసంఘటిత కార్మికులు ఇశ్రం గుర్తింపు కార్డు కలిగి ఉండాలి..





**-ఎమ్.ఆర్.సునీత జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం) అసంఘటిత కార్మికులు అందరూ ఇశ్రం గుర్తింపు కార్డులను కలిగి ఉండాలి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. ఆర్ సునీత అన్నారు మంగళవారం వనపర్తి పట్టణంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ఈ శ్రమ కార్డులపై అవగాహన పెంచడం కోసం కార్యక్రమం ఏర్పాటు చేసి,వారికి ఇశ్రము గుర్తింపు కార్డులను అందజేయడం జరిగింది.ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈశ్రము గుర్తింపు కార్డును కలిగి ఉండడం వలన ప్రమాదవశత్తు మరణిస్తే 2 లక్షల వరకు బీమా వర్తిస్తుందని అలాగే గాయాలకు గురి అయిన 50 వేల రూపాయల వరకు బీమా వర్తిస్తుందని తెలియజేశారు. దేశంలో ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఉద్భవించినప్పుడు వీరి ఖాతాలలో నిత్యావసరాలకు డబ్బులను జమ చేస్తారు, అని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి.రజని మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100 నెంబర్ కు సంప్రదించవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ బంకల రవీందర్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లులను సందర్శించిన జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 20 (నిజం చెపుతాం) మంగళవారం ఆత్మకూరు మండలోని లక్ష్మీ ఆగ్రో టెక్ గోదాము, రైస్ మిల్లును కలెక్టర్ సందర్శించారు. గోదాము ముందు వడ్ల లోడుతో నిలబడి ఉన్న 7-8 లారిలను చూసిన కలెక్టర్ త్వరగా దించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, హమాలీల సంఖ్యను పెంచాల్సిందిగా ఆదేశించారు.అనంతరం వచ్చిన వడ్ల నుండి ఎంత శాతం బియ్యం వస్తుంది, తరుగు ఏమైనా తీస్తున్నారా అని ట్రక్ షీట్ రికార్డులను తనిఖీ చేశారు.రైతులకు ఇబ్బందులు కలగకుండా వచ్చిన లారీలను త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని మిల్లరును ఆదేశించారు.